
వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 11, ఏప్రిల్ 2025 | 16 పేజీలు


## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి



16లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

2 లో..

# అంగన్వాడి టీచర్ల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఎక్కడ



2 లో..

### రిటైరై సంవత్సరాలు గడుస్తున్నా బెనిఫిట్ రాకపాయే

### తీవ్ర ఇబ్బందుల్లో కూరకపోయిన అంగన్వాడి రిటైర్డ్ టీచర్‌లు

మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్10,ప్రభాతవార్త: జిల్లాలోని అంగన్వాడి టీచర్‌లు రిటైర్ అయి కొన్నేళ్లు కావోస్తున్నా నేటి వరకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ అందలేదని రిటైర్డ్ అంగన్వాడి టీచర్‌లు, ఆయాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగ సమయంలో 35ఏళ్లు వెట్టిచాకిరి చేసి అంగన్వాడి కేంద్రాల్లోని పిల్లలను తమ పిల్లలుగా భావించి వారి ఆలనాపాలన చూస్తూ వారికి అనేక విద్యాబుద్దులు నేర్పిస్తూ అట్టి పిల్లలు ఉన్నత స్థాయికి ఎదిగేలా నాణ్యమైన విద్యాబోధనలు చేసి పిల్లలను క్రమశిక్షణతో మెలిగేలా చేసి పై తరగతులకు పంపించడం జరిగిందని..



# విద్యుత్ బస్సుల డిపోగా వరంగల్-2

ప్రభాతవార్త, ఏప్రిల్ 10,హన్మకొండ టౌన్ : టి జి ఎస్ ఆర్ టి సి వరంగల్ 2 డిపో పూర్తి విద్యుత్ బస్సుల డిపోగా తయారైంది. గతంలో ప్రైవేట్ విద్యుత్ బస్సులు రాకముందు డిపోలో 83 ఆర్టిసి బస్సులు ఉండగా, నేడు కేవలం 5 ఆర్టీసీ బస్సులు మాత్రమే ఉన్నాయి. గతంలో వరంగల్ 2 డిపోలో 180 మంది ఆర్టీసీ డ్రైవర్లు ఉండగా నేడు కేవలం 21 మంది మాత్రమే ఉన్నారు. అలాగే గతంలో డిపోలో 83 మంది ఆర్టిసి మెకానిక్ లు ఉండగా, నేడు కేవలం 13 మంది మాత్రమే ఉన్నారు. వారు కూడా ఎప్పుడు ఏ డిపోకు ట్రాన్స్ఫర్ అవుతారో వారికె తెలియదు. ఆర్టిసి ప్రైవేట్ పరం చేసే ఉద్దేశం లేదని చెప్తున్న ప్రభుత్వం ప్రవేటు విద్యుత్ బస్సులను వరంగల్ 2 డిపో లో మొత్తం నింపడంలో ఆంతర్యం ఏమిటని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. లేదు లేదంటూనే అనేకమంది కార్మికులను ఇతర డిపోలకు ట్రాన్స్ఫర్ చేస్తున్న యాజమాన్యం చర్యలను కార్మికులు నిరసిస్తున్నారు.

### ప్రైవేటుకు చేరువలో వరంగల్2 డిపో

### విద్యుత్ బస్సుల వల్ల మహిళా కండక్టర్ల ఇబ్బందులు

# అక్రమ అరెస్టులను నిరసిస్తూ కాకతీయ యూనివర్సిటీ బంద్



2లో..

ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల అరెస్టులను నిరసిస్తూ గురువారం స్టేట్ కోఆర్డినేషన్ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా తెలంగాణ యూనివర్సిటీల బంద్ కార్యక్రమాన్ని కాకతీయ యూనివర్సిటీలో సంపూర్ణంగా వివిధ విభాగాలు, ప్రిన్సిపల్ ఆఫీస్, ఎగ్జామినేషన్ బ్రాంచ్, ఫైనాన్స్ ఆడిట్, యూజీసీ తదితర కీలకమైన విభాగాలన్నిటిని కేయూ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లు బంద్ చేయించారు. నిన్నటి ఉన్నత విద్య మండలి నిరసన కార్యక్రమానికి బయలుదేరుతున్న కేయూ అధ్యాపకులను మరీ ముఖ్యంగా మహిళా అధ్యాపకులను ఇళ్లల్లోకి వెళ్లి మరి అరెస్టు చేయడం దారుణమైన అంశమని ప్రజా పాలనలో ఇదెక్కడి న్యాయమని కేయూ కోఆర్డినేషన్ కమిటీ నేతలు డా.పి. కర్ణాకర్‌రావు, డా. సాదు రాజేష్, డా. మాదాసి కనకయ్య, డా. శ్రీధర్ కుమార్ లౌద్, డా. బి. సతీష్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు.

## మరిపెడ బాలికల మినీ గురుకులంలో విద్యార్థుల ఆరోగ్యం గాలికి దిలేసిన ఏఎన్ఎం..!

విద్యార్థుల తల్లిదండ్రులపై ఏఎన్ఎం ఆక్రోశం..

అంతా నా ఇష్టం..!

మీరెవరు నాకు చెప్పడానికి..!

2 లో..






2 లో..

# అంతా.. మా.. ఇష్టం

నిద్రమత్తులో వైద్యశాఖ...

గోడలకేలకే సరిమితమైన మెడికల్ షాపు సర్టిఫికేట్లు

సర్టిఫికేట్లు ఒకరివి.. నిర్వాహణ మరొక్కరా..!

కిరాణం షాపుల్లో మెడిసిన్ అమ్ముతున్నా పట్టించుకోరా...

అర్ఎంపిలు డాక్టర్లుగా చలామణి అవుతున్నా.. వైద్యాధికారులకు పట్టాదా..!!

మెడికల్‌షాపుల ఇచ్చే పర్సెంటీలు నీడలో జిల్లా వైధ్యాధికారులా...?

# విద్యుత్ బస్సుల డిపోగా వరంగల్ 2

మొదటిపేజీ తరువాయి

వరంగల్ 2 డిపో లో ఉన్న డ్రైవర్లకు వారు కోరుకున్న డిపోలకు ట్రాన్స్ఫర్ ఇస్తామన్న యాజమాన్యం విల్లింగ్ అడుగగా హనుమకొండ లోకల్ డిపో విల్లింగ్ పెట్టుకున్న డ్రైవర్లకు అలా ఇవ్వకుండా అనేక మంది డ్రైవర్లకు వరంగల్ 1 డిపోకు ట్రాన్స్ఫర్ ఇచ్చారని తమ బాధను వ్యక్తం చేశారు. వరంగల్1 డిపోలో హైటెక్ బస్సులు రాజధాని బస్సులు అధికంగా ఉండడంతో డ్యూటీలు చేయలేకపోతున్నామని రిటైర్మెంట్ కు దగ్గర ఉన్న డ్రైవర్లు తమ బాధను రీజనల్ మేనేజర్ దృష్టికి తీసుకొని వెళ్లగా కొంతకాలం మీకు ట్రాన్స్ఫర్ ఇచ్చిన డిపోలోనే చేయండి, తర్వాత చూద్దాం అంటూ తమకు తెలియజేశారని తమ గోడును ప్రభాతవార్తకు తెలియజేశారు. తమ విల్లింగ్ లను కూడా సరిగా పరిశీలించలేదని అనేకమంది డ్రైవర్లు తమ గోడును ప్రభాతవార్తకు తెలియజేశారు. మరో ప్రక్క డిపో మొత్తం ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోకి వెళ్లిపోయిందని కార్మికులు కథలు కథలుగా చెప్పుకుంటున్నారు. కేవలం కండక్టర్లు తప్ప మిగిలిన కొద్దిమంది ఉద్యోగులైన మెకానిక్కు, ఎడిసిలు, సూపర్వైజర్లు, చివరకు ఎంఎఫ్ తో సహా అందరూ అతి త్వరలో ఇతర డిపోలకు బదిలీ అయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది. అంతేకాక విద్యుత్ బస్సుల వల్ల ప్రతి ఒక్క కండక్టరు ప్రతి సర్వీస్కు 16 గంటల నుండి 18 గంటలు అవుతున్నట్లు తెలుస్తోంది. ఖమ్మం, సూర్యాపేట, భూపాలపల్లి కాళేశ్వరం, ఉప్పల్, మంగపేట తదితర అనేక సర్వీసులు ఒక ట్రిప్పు వెళ్లి వచ్చిన తర్వాత మరో ట్రిప్ వెళ్లడానికి చార్జింగ్ కోసం ప్రతి ఒక్క బస్సు డిపోకు వచ్చి సుమారు మూడు గంటల పైచిలుక సమయాన్ని డిపోలో చార్జింగ్ చేసుకోవాల్సి వస్తోంది. దానివలన ప్రతి ఒక్క కండక్టర్లు మూడు గంటలు పైచిలుకు డిపోలోనే కూర్చోవలసి వస్తుంది. ఉదయం ఐదు గంటలకి విధులకు ఎక్కిన కండక్టర్లు డ్యూటీ దిగేటప్పటికి తిరిగి రాత్రి 10 గంటల నుండి 12 గంటలు సమయం అవుతున్నట్లు తమ గోడును ప్రభాతవార్తకు వెళ్ళవచ్చారు. ముఖ్యంగా ఈ విద్యుత్ బస్సుల వల్ల మహిళా కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వారు డ్యూటీ దిగేటప్పటికి ప్రతిరోజు రాత్రి 10 నుండి 11 గంటలు




దాటుతున్నట్లు ప్రభాతవార్తకు తెలియజేశారు. వారు తిరిగి డ్యూటీ దిగి ఇంటికి వెళ్లేసరికి రాత్రి 12 గంటలు దాటుతుందని మహిళా కండక్టర్ల ఇబ్బందులను ప్రభాతవార్త కు తెలియజేశారు. ఇట్టి విషయాన్ని ప్రభాతవార్త ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను దృష్టికి తీసుకెళ్లగా అటువంటిది ఏమీ లేదని కేవలం కొన్ని సర్వీసులకు మాత్రమే ఇబ్బందులు ఉన్నాయని, అటువంటి సర్వీసులకు త్వరలోనే మార్పులు చేస్తామని ప్రభాతవార్తకు తెలియజేశారు.

# అంగన్వాడి టీచర్ల రిటైర్మెంట్ బెనిఫిట్ ఏక్కడ

మొదటిపేజీ తరువాయి

ఇలా అనేక రకాలుగా సేవలు చేసి తీరా ఉద్యోగం నుండి పదవీ విరమణ పొందాక రాష్ట్ర ప్రభుత్వం మా సేవలను గుర్తించి అంగన్వాడి టీచర్కు రూ.1లక్ష, ఆయాకు రూ.50వేలు నగదు ఇస్తామని ప్రకటించారని కాని నేటి వరకు రిటైర్ అయి సంవత్సరాలు గడుస్తున్నా రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 30,35ఏళ్లుగా చాలిచాలని వేతనాలతో అంగన్వాడి కేంద్రాలను నడిపిస్తూ వచ్చామని అనేక రకాల ఇబ్బందులు పడుతూ అంగన్వాడి కేంద్రానికి వచ్చిన పిల్లలను కంటికిరెప్పలా కాపాడుకున్నామన్నారు. ప్రభుత్వాలు మాతో వెట్టిచాకిరి చేయించుకొని పదవీ విరమణ తర్వాత ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని పదవీ విరమణ పొందిన అంగన్వాడి టీచర్లు, ఆయాలకు బెనిఫిట్స్ మంజూరు చేయాలని వారు కోరుతున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు అంగన్వాడి టీచర్లు 20మంది రిటైర్మెంట్ అయ్యారని, 117మంది ఆయాలు రిటైర్మెంట్ అయ్యారు. వీరందరు కూడా తమతమ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం వెయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

**అంగన్వాడి రిటైర్మెంట్ టీచర్ సరస్వతి:** నేను జిల్లాలోని గంగారం సెక్టార్లోని చింతగూడెం సెంటర్లో అంగన్వాడి టీచర్గా విధులు నిర్వహించానని తెలిపారు. అనేకమంది పిల్లలకు అక్షరాభ్యాసం చేసి ఉన్నత చదువులకు ఏదిగేలా కృషిచేశానన్నారు. అతి తక్కువ వేతనంతో విధులు నిర్వహించానని, మా వేతనాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని పదవీ విరమణ పొందిన తర్వాత అంగన్వాడి టీచర్కు రూ.1లక్ష, ఆయాలకు రూ.50వేలు ఇస్తామని ప్రకటించారని దీంతో మేము సంతోషం వ్యక్తం చేశామన్నారు. నేను గత 2024ఏప్రిల్లో పదవీ విరమణ పొందానని అప్పటి నుండి ఇప్పటి వరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఎదురు చూస్తున్నానన్నారు. రాష్ట్రప్రభుత్వం మాకు వెంటనే అట్టి బెనిఫిట్స్ అందజేసి మా కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నట్లు తెలిపారు.

**డిడబ్ల్యూవో ధనమ్మ వివరణ:** అంగన్వాడి టీచర్, ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పై ఉన్నతాధికారులకు నివేదిక తయారుచేసి పంపించామని వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందేలా చూస్తామన్నారు.

# అక్రమ అరెస్టులను నిరసిస్తూ కాకతీయ యూనివర్సిటీ బంద్

మొదటిపేజీ తరువాయి

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 21పూర్తిగా యూజి సి నియమ నిబంధనలకు వ్యతిరేకమని, తక్షణమే రద్దుచేసి కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. యూనివర్సిటీ పరిధిలోని ఆర్ట్స్ సైన్స్ కళాశాల, పీజీ కళాశాల, లా కళాశాల, మహిళా పేజీ కళాశాల పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరూ కలిసి బంద్ నిర్వహించారు. అనంతరం కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనం ముందు పెద్ద పెట్టినా నినాదాలు ఇస్తూ తమ నిరసనను వ్యక్తం చేయడం జరిగింది. ఈ నిరసన సందర్భంగా బుధవారం జరిగిన సంఘటనపై కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం స్పందిస్తూ ఇది దురదృష్టకరమైన అంశమని, కాంటాక్ట్ అధ్యాపకుల సమస్యను మానవతా దృక్పథంతో ప్రభుత్వం పరిష్కరిస్తుందని, తక్షణమే వి.సితో మాట్లాడి మీ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని అన్నారు. ఈ కార్యక్రమంలోకాకతీయ విశ్వవిద్యాలయం ఒప్పంద అధ్యాపకులు డా. ఆశీర్వాదం డా. సంకినేని వెంకన్న, డా. బిక్షపతి, డా. ఓ రవీందర్, డాక్టర్ గడ్డం కృష్ణ, డా.జూల సత్య, డా. సూర్యనారాయణ, డా. నాగయ్య, డా.చంద్రశేఖర్, డా. రఘు వర్ధన్ రెడ్డి, డాక్టర్ కే మధుకర్, డా. కవిత, డా. శ్రీదేవి, డా. స్వప్న, డా. వీణ, డా.సునీత, సుజాత డాక్టర్ సంగీత్ కుమార్ డాక్టర్ బ్లెస్సీ ప్రియాంక, డా.ఉషా కిరణ్, సాహితీ, వాణిశ్రీ, డా.శ్రీలత డాక్టర్ సదాశివ, తూర్పాటి వెంకటేశు, ఆర్ డి ప్రసాద్, డా. సత్యనారాయణ, డా. వందన, తదితరులు పాల్గొన్నారు.

# అంతా మా.. ఇష్టం

మొదటిపేజీ తరువాయి

**నెల్లికుదురు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** జిల్లాలో మెడికల్ షాపుల్లో మందులను ఇష్టానుసారంగా విక్రయిస్తూ వసుల్లకు పాల్పడుతున్నారని పలువురి నుండి ఆరోపనలు వెలువెత్తుతున్నాయి. మెడికల్షాపుకు వెళ్ళామంటే చాలు లోపాలను సరిచేయాల్పింది పోయి, వాటిని అడ్డంపెట్టుకుని అడ్డంగా గుంజేస్తున్నారని విమర్శలొస్తున్నాయి. ఇదే అదునుగా భావించి మెడికల్షాపుల నిర్వాహాకులు నాసిరకం మందులు, అనుమతి లేని మందులు అమ్ముతున్నా, మందులకు వాలిడిటీ ఉందా లేదా అనేది ఏమి లేకుండా మందులకు విక్రయిస్తున్నారని, మందులు వికటిస్తే బాద్యులేవ్వరని ప్రజలు జిల్లా ఆరోగ్య అధికారిని ప్రశ్నిస్తున్నారు. ప్రాణాలను కాపాడే మందులు చివరకు కిరాణం షాపుల్లో చాకెట్లాల్లా అమ్ముతున్నా అడిగే అధికారులేరని వారికోసం ఎదురు చూస్తున్నారు. ప్రజలకు నాణ్యమైన మందులు అందుతున్నాయా... నాసిరకం మందులు అందుతున్నాయా అని పరిశీలించేందుకు ప్రజల పన్నుల ద్వార వచ్చిన సొమ్ముతో ప్రభుత్వం లక్షల్లో డ్రగ్ అధికారులు, జిల్లావైద్యాదికారులకు జీతాలిస్తున్న ప్రజల కోసం పనిచేయాల్సిన జిల్లా వైద్యాధికారులేరని ప్రజలు అడుగుతున్నారు. మెడికల్ షాపుల్లో లైసెన్సులు ఉన్న వారే మందుల విక్రయాలు చేస్తున్నారా లేదా అనే చూడాల్సింది ఎవ్వరని, సర్టిఫికేట్లు ఒక్కరివి, విక్రయించే వారు మరొక్కరైనా అధికారులు ఎందుకు చర్యలు తీసుకొవడం లేదని, మెడికల్షాపుల ఇచ్చే పర్సెంటీలు నీడలో జిల్లా వైద్యాధికారులా.. సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే మందుల విక్రయాలు, ప్రిస్కిప్షన్ లేకుండానే లాభాపేక్షతో మందుల అమ్మకాలు చేస్తున్నారని ప్రజారొగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టెస్తున్నారని ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఇంత తతంగం జరుగుతున్నా సంబందిత అధికారులు నిఘా నేత్రాన్ని తెరువరా..! అని సూచిస్తున్నారు. నాణానికి ఓ వైపు ఇలా ఉంటే మరొవైపు జిల్లాలొని మారుమూల ప్రాంతాలు, తండాలతో జిల్లాలోని వివిద మండలంల్లోసైతం అర్ఎంపిలు అంటే ప్రథమ చికిత్స కేంద్రాలు అనే విషయాన్ని మర్చి పొయి తాము డాక్టర్లు అనే రీతిలో వైద్యం చేస్తు చివరకు వికటించే స్ధితిలో మరొచోటకు పంపుతూ రొగికి ఏమి చేయాలో తెలియని పరిస్ధితికి నెట్టివేస్తున్నారని, ఒక వేళ వైద్యం ఫలిస్తే తన వద్దనే నిల్వ ఉన్న మందులు, సూదులను ఇస్తు రూ.వేలల్లో రొగి నుండి వసులు చేస్తున్నారని, అసలు చికిత్స అందించి, వైద్యం చేయడానికి అర్ఎంపిలకు అనుమతి ఇస్తున్నది ఎవ్వరు, అధికారులేనా.. అధికారులు అండదండలతొనే అటు మెడికల్ దందా, ఇటు అర్ఎంపిలు డాక్టర్లుగా చలామణి అవుతున్నారా, అర్ఎంపిల మందులకు, మెడికల్షాపుల లింకేమిటీ అమందులను అక్కడే కొనాలా అనే సందిగ్ధదంలో పడి ఐనప్పటికి నేను ఆరోగ్యంగా ఉండాలి అనే భయంతో ఇవన్నీ కొనాల్సి వస్తుందని పలువురు ఖరీదైన చికిత్స తీసుకొలేని సామాన్య ప్రజలు మనోవేదన చెందుతున్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడ్తుంది. అందుకు సంబందించిన అధికారులు ప్రజా రక్షణకొరకు నిఘా ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా తండాలు, మారుమూల గ్రామాల్లో కిరాణం షాపుల్లో దొరుకుతున్న మందులకు బాద్యులేవ్వరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిల్లా వైద్యం వ్యాపారం లాగ మారిందని, మెడికల్ దందాను, అర్ఎంపిల ఆర్ధిక జోరూను నియంత్రించి, పేరుకే పల్లె దవాఖానలు కాకుండా పూర్తిస్ధాయిలో సిబ్బంది హాజరయ్యేలా చర్యలు తీసుకుని, ప్రజలకు పల్లెదావఖానాలపై విశ్వాసం పెరిగి పల్లె దావాఖానలకు స్వచ్చంధంగా వచ్చే విధంగా చికిత్స అందించే విదంగా ఇప్పటికైన జిల్లా వైద్య అధికారులు చొరువ చూపాలని జిల్లా ప్రజలు కొరుతున్నారు.





## మరిపెడ బాలికల మినీ గురుకులంలో విద్యార్థుల ఆరోగ్యం

# గాలికి వదిలేసిన ఏఎన్ఎం ...!

**ప్రభాత వార్త, మరిపెడ, ఏప్రిల్ 10.**

ప్రభుత్వ మినీ గురుకులంలో విద్యార్థులు చేరాలంటే ఓ పక్క భయ భయంతో విద్యార్థుల తల్లిదండ్రులు చదువు నేర్చుకునేందుకు తీసుకు వస్తున్నా..అక్కడ చదువు పక్కకు పెడితే వారి ఆనారోగ్యంతో బాధపడుతూ కాలం వెళ్ళ దీస్తున్నారు. మినీ గురుకులంలో ఏఎన్ఎం విధులు సక్రమంగా నిర్వహించకపోవడంతో విద్యార్థుల ఆరోగ్యం గాలికి వదిలేసి ఇదేమిటనే ప్రశ్నించిన విద్యార్థుల తల్లిదండ్రులపైనే ఆమే చిందులు వేయడం పై నిత్యం కృత్రిమంగా మారో పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు అన్ని వసతులు ఉన్నాయి. విద్యార్థులకు చక్కని చదువు నేర్పుతామని చిలక పలుకులు పలుకుతున్న అక్కడ విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరించడం చర్చనీ యాశంగా మారింది . వివరాల్లోనికి వెళితే మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో బాలికల ప్రభుత్వ మినీ గురుకులం 1నుండి 5వ, తరగతి వరకు ఉన్న పాఠశాలలో విద్యార్థులు ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచవలసిన ఏఎన్ఎం మాత్రం తమ విధులు సక్రమంగా నిర్వహించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. విద్యార్థులకు ఎలర్జీ, జ్వరము తదితర అనారోగ్య సమస్యలతో ఉండటంతో ఏఎన్ఎం తల్లిదండ్రుల లెక్క ఆరోగ్య విషయాలపై వ్యవహరించవలసి ఉన్న ఆమె ఆ విధంగా వ్యవహరించకపోవడంతో, విద్యార్థులను భయభ్రాంతులకు గురై సమస్య ఏదైనా చెబుదామంటే భయం గుప్పిట్లో మగ్గుతున్నారు .ఏఎన్ఎమ్ ను వార్డెన్, ప్రిన్సిపాల్, ఉద్యోగ సిబ్బంది ఎవరైనా ప్రశ్నిస్తే.. మీరెవరు నన్ను ప్రశ్నించేది అంటూ చిందులు వేయడం ఆమె పరిపాటిగా మారినట్లుగా తెలుస్తుంది. విద్యార్థుల పెట్టెల లోని సామాన్లు పరిశీలన చేస్తూ వారి వద్ద ఉన్న ప్యాకెట్ మనీని కూడా కాజేస్తుందనే విమర్శలు ఉన్నాయి. ఈ విషయం ఎవరికీ చెప్పుకోవాలో విద్యార్థులు సతమతమవుతూ తమ చదువును కొనసాగిస్తున్నారు.

పాతుకపోయినా కాంట్రాక్టు ఏఎన్ఎం ఒకే చోట ఎనిమిది పది సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తూ తమకు ఎదురు లేదంటూ తాము చెప్పిందే వేదం, తమ చేసిందే పని అంటూ ,తమ విధులను నిర్వహిస్తూ పలువురిని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తల్లిదండ్రులు వాపోతున్నారు ఇదేమిటని గురుకుల ఆశ్రమ పాఠశాలలో సిబ్బంది ప్రశ్నించిన నేను ఎస్టీ నన్ను ప్రశ్నిస్తే ఎస్టీ కేసులు పెడతానని భయభ్రాంతులకు గురి చేయడంతో ఆమె విధుల్లో ఎవరు జోక్యం చేయకపోవడం శోచనీయం. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఒకే చోట ఇన్ని సంవత్సరాలు పనిచేస్తూ విద్యార్థులకు ఆరోగ్యాలను గాలికి వదిలేస్తూ, వారి విధులను సక్రమంగా నిర్వహించకపోవడం పై దృష్టి పెట్టి తగు చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు, వారితల్లి దండ్రులు కోరుతున్నారు.

# ఈవ్ టీజింగ్ పేరుతో వేధింపులు

### .మైనర్ బాలిక ఫిర్యాదు బుట్టధాకలు..
### రోజు రోజుకు రెచ్చిపోతున్న ఆకతాయిలు..
### నిందితునికి అండగా ఓ మాజీ కార్పొరేటర్..
### దిక్కు తోచని స్థితిలో భాదిత కుటుంబం

*వరంగల్ క్రైం ఏప్రిల్ 10 ప్రభాతవా*

మ్తహిళల కోసం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన చట్టాలు ఆచరణలో నిరక్ష్యానికి గురి అవుతున్నాయి. మహిళలు మైనర్ బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ఓ వైపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మరో వైపు ఇబ్బందులకు గురౌవుతున్న మహిళ పిర్యాదు ఓ మాజీ కార్పొరేటర్ రంగ ప్రవేశంతో కేసు బుట్ట దాకలు అయ్యింది. వరంగల్ డివిజన్ పరిధిలో లైంగిక వేధింపులకు గురైన ఓ మైనర్ బాలిక పిర్యాదుపై పోలీసులు ప్రతికూలంగా వ్యవహరించడం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. పిర్యాదుపై నిరక్ష ్యంవరంగల్ డివిజన్ మిల్స్ కాలని పోలీస్ స్టేషన్ పరిధిలో ఈవ్ టీజింగ్ కు గురైన ఓ మైనర్ బాలిక ధైర్యంగా తన తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చింది. రక్షణ కోసం భాదిత కుటుంబం స్థానిక పోలీస్ స్టేషన్ లో రెండు వారాల క్రితమే ఫిర్యాదు చేసినట్లు చెబుతున్నారు. ఆకాతాయికి ఓ మాజీ కార్పొరేటర్మద్దతు ఇవ్వడంతో పోలీసుల స్వరం మారింది. తమ పరిధిలో అమ్మాయిని వేధించలేదని మేమేం చేయలేమని చెప్పడంతో వేధింపులకు పాల్పడిన చోటు ఇంతేజార్ గంజ్ పరిధి కావడంతో అదే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ పరిధిలో భాదిత నిందితుల కుటుంబాలు నివాసం ఉండడం లేదని మేమేం చేయలేమని ఇంతేజార్ గంజ్ పోలీసులు వెనక్కి పంపించినట్లు తెలిపారు. మూడో ప్రయత్నంగా షి టీం పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించగా తమ పరిధిలో కౌన్సిలింగ్ మాత్రమే ఇవ్వగలమని కేసుచేసే అధికారం వారికి లేదని తెలపడంతో సదరు భాధిత కుటుంబం అభద్రత భావంకు లోనియ్యారు. మహిళా చట్టాలెందుకుమహిళలకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మహిళా చట్టాలు అమలుకు నోచుకొనప్పుడు ఎందుకని మహిళా నాయకులు సామజిక వేత్తలు ప్రశ్నిస్తున్నారు. ఓ మైనర్ బాలిక ఆకతాయి కుర్రోడితో వేధింపులకు గురౌతున్నాని ధైర్యంగా తల్లిదండ్రుల సహాయంతో పోలీసులను ఆశ్రయించడం అభినంద నీయం అంటున్నారు. అలాంటి పోలీసులు మా పరిధిలో వేధించలేదని ఓ అధికారి అనడం, మా పరిధిలో నివాసం ఉండడం లేదని మరో స్టేషన్ అధికారి నిరాకరించడం, మహిళల కోసమే ఏకంగా ఏర్పాటు చేసిన పోలీస్ స్టేషన్ ఆశ్రయించగా కౌన్సిలింగ్ మాత్రమే ఇస్తామని కేసు నమోదు చేసే అధికారం మాకు లేదని చెప్పడం మహిళలపై నిరక్ష ్యం స్పష్టంగా కనిపిస్తుందని సామాజిక మాధ్యమాల్లో దుమ్మెత్తి పోస్తున్నారు. కొందరు పోలీసు అధికారుల తీరు పోలీసు శాఖను అప్రదిష్టపాలు చేసేలా ఉందని తక్షణమే మైనర్ భాలికకు న్యాయం చేసి రక్షణ కల్పించాలని మహిళా సంఘాలు సామాజిక వేత్తలు కోరుతున్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం..

### -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి
### -గ్రామాల్లో కొనసాగిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్

*కాటారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం కాటారం మండలంలోని గుండ్రాత్‌పల్లి, గూడురు, రఘుపల్లి, మల్లారం, ధర్మసాగర్ గ్రామాల్లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ప్రజలతో ప్రతిజ్ఞచేయించి గ్రామాల్లో ప్రజలతో కలిసి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, అయిత శకుంతల, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీటూరి మహేష్ గౌడ్, చీర్ల తిరుపతి రెడ్డి, కుంభం రమేష్ రెడ్డి, కొట్టె ప్రభాకర్, బోడ నరేష్, ఒడిపిలవంచ మాజీ సర్పంచ్ కోడి రవి కుమార్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రెండుసార్లు అంబేద్కర్‌ను ఓడించిన ఘనత కాంగ్రెస్‌పార్టీది

*తరిగొప్పుల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:*

తరిగొప్పుల మండల పరిధిలోని అంకుషాపూర్ దుర్గామాత ఆలయ ప్రాంగణంలో బిజెపి క్రియాశీల సభ్యుల సన్నాహక సమావేశం మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి శోభన బోయిన శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ ఈ రోజు అధికార కాంగ్రెస్ పార్టీ గ్రామాలలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ మీద చేస్తున్న యాత్రలు బూటక నాటకమని, రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన పార్టీ కాంగ్రెస్ అని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని రెండుసార్లు ఓడించిన ఘనత కాంగ్రెస్ ది అయితే, ఆయన కు భారతరత్న బిరుదునిచ్చి గౌరవించింది బిజెపి అన్నారు. భారత రాజ్యాంగాన్ని బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క ఆశయాలకు అనుగుణంగా పనిచేసే పార్టీ బిజెపి అని, ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలందరికీ ఉచిత రేషన్ లో భాగంగా సన్నబియ్యం ఇచ్చేది నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని దీని కోసం పార్టీ కార్యకర్తలు శక్తి కి మించి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు ఎడెల్లి రామ్ నర్సింహారెడ్డి , తలకొక్కుల శ్రీనివాస్, కాలువల రజనీకాంత్, జిల సతీష్ యాదవ్, రాజు యాదవ్, చిలువేరి వెంకటేష్, శ్రీకాంత్ నాయక్ ,సుమన్ నాయక్, రాజశేఖర్ బాపు రాజు ,బొడ్డు నాగార్జున అరవింద్, హరీష్ , రంజిత్, హరీష్ , అనిల్ ,బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .



## 17న కేయూ యాన్యువల్ డే

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :*

కాకతీయ విద్యాలయంలో ఏప్రిల్ 17 న జరుగు క్రీడా మరియు వార్షికోత్సవ సందర్భంగా వివిధ కోర్సులలో చదువుతున్న విద్యార్థులకు స్నాస్కృతిక పోటీలు సోలో, గ్రూప్ డాన్స్ స్కిట్స్ మరియు క్లాసికల్ డాన్స్ యూనివర్సిటీ సెనెట్ హాల్లో క్యాంపస్ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సాంస్క ృతిక పోటీలలో 29 డిపార్ట్మెంట్లు నుంచి పిజి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రో, ఈసం నారాయణ, ప్రో, హనుమంతు, డాక్టర్. రాదిక రాణి, డాక్టర్ కానీజ్ ఫాతిమా డాక్టర్ రాజకుమార్ తో కూడిన కమిటీ విజయవంతంగా నిర్వహించారు. పోటీలలో గెలిచిన విద్యార్థులకు యాన్యువల్ డే రోజున కాకతీయ విద్యాలయ విసి చేతుల మీదుగా బహుమతులను అందజేస్తామని తెలిపారు.



## కేయూ బిఆర్ అంబేద్కర్ స్టడీస్ సెంటర్ సంచాలకులుగా డా.రాజకుమార్

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీస్ సెంటర్ సంచాలకులుగా చరిత్ర, టూరిజం మేనేజ్మెంట్ విభాగ అధిపతి డాక్టర్ చిలువేరు రాజ్ కుమార్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం ఉత్తర్వులు జారీచేసారు. ఈసందర్భంగా డాక్టర్ చిలువేరు రాజ్‌కుమార్ ను బోధన బోధనేతర సిబ్బంది అభినందించారు.

# నేరాలు-దారుణాలు

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

*హసన్ పర్తి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త.*

చింతగట్టు సబ్ స్టేషన్ పరిధిలో హసన్ పర్తి పెంబర్తి ఫీడర్స్ లలో నేడు అనగా శుక్రవారం, శనివారం రెండు రోజులపాటు ఉదయం 6 గంటల నుంచి 11 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, దీనిని గమనించి వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని హసన్ పర్తి అసిస్టెంట్ ఇంజనీర్ శిరీష్ కుమార్ తెలిపారు.

## చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి..

### -అంగన్‌వాడీ కేంద్రాల్లో హ్యాండ్ వాష్‌పై అవగాహన

*కాటారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ప్రాధాన్యం గురించి అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గురువారం కాటారం మండలంలోని అల్లీపూర్, దేవరాంపల్లి, రేగులగూడెం అంగన్‌వాడీ కేంద్రాల్లో ర్యాలీ నిర్వహిం



చి హ్యాండ్ వాష్, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి వివరిం చారు. ఈసందర్భంగా ఆయా సెంటర్‌ల టీచర్లు మాట్లాడుతూ..గర్భవుతుల, బాలింతలు, పిల్లలకు ప్రతి ఒక్కరికీ ఇన్‌ఫెక్షన్ సోకకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలన్నారు. అదేవిధంగా వంటపాత్రలు, ఆహారం తీసుకునే పాత్రలు, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని ఎప్పటికప్పుడు హ్యాండ్ వాష్ చేసుకోవాలని అవగాహన కల్పించినట్లు తెలిపారు. కిషోర బాలికలకు హిమోగ్లోబిన్ గురించి తెలియపరిచారు. కార్యక్రమంలో అల్లీపూర్, దేవరాంపల్లి, రేగులగూడెం అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు ఎం.శ్రీలత రెడ్డి, యల్.కమలాదేవి, అన్నపూర్ణ, ఆయా లక్ష్మి, విఓఎ రజిత, బాలింతలు, గర్భిణీలు, మహిళలు, చిన్నారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడే "అంబేద్కర్ అందరివాడు"బహుజన కవిసమ్మేళనం

*జనగామ కల్చరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :*

మహాత్మా జ్యోతిరావు ఫూలే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని, సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా ఖిఅంబేద్కర్ అందరివాడు అనే శీర్షికతో బహుజన కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు దళితరత్న, దళిత యువరత్న, అంబేద్కర్ సేవా పురస్కార గ్రహీత, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం, జనగామ జిల్లా అధ్యక్షుడు కన్నారపు శివశంకర్ గురువారం జనగామలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు జనగామలోని స్కాలర్స్ గ్రామర్ స్కూల్ లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం, జనగామ జిల్లా కమిటీ, సాదిక్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. జనగామ రచయితల సంఘం, కవులు,కళాకారుల.ఐక్య వేదిక, కవి హృదయం సాహిత్య వేదిక, శ్రీ శ్రీ కళావేదిక సమన్వయం జరిగే కవి సమ్మేళనంలో 30 మందికి పైగా కవులు,కవయిత్రులు పాల్గొంటారని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శివశంకర్ కోరారు.


**పత్రికా ప్రకటన**

ఇందు మూలంగా- తెలియజేయునాధి ఏమనగా నేను దేవరకొండ స్రవంతి D/o దేవరకొండ నర్సయ్య H.No 2-274/1/1 వ్యాసాపుర కాలనీ మడికొండ, కాజీపేట మండలం, వరంగల్ అర్బన్ ఫోన్ నెంబర్ 7075156215, మా యొక్క ప్లాట్ నం. 5. సర్వే నంబర్ 94/A, 189 చ, గ గల ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ నెంబర్ 2973/2020 మరియు లింక్ డాక్యుమెంట్స్ కూడా గలవి, కాజీపేట నుండి తొర్రూరు పోయే క్రమంలో పోయినవి కావునా దొరికన వారు దయచేసి పైన ఉన్న అడ్రస్ నందు తెలియజేయగలరు,

ఇట్లు
శ్రీమతి గంగాధరీ విజయ
న్యాయవాది, తొర్రూరు,
సెల్ : 9989349893

కాటారం వార్త

# ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలి

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధికార ప్రతినిధి ఆకుల లలిత

*కాటారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

ప్రపంచ అందాల పోటీలను రద్దు చేయాలని తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధికార ప్రతినిధి ఆకుల లలిత గురువారం డిమాండ్ చేశారు. కాటారంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధికార ప్రతినిధి ఆకుల లలిత మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ లో మే 31వరకు నిర్వహిస్తున్న ప్రపంచ సుందరి (మిస్ వరల్డ్ ), పోటీలను రద్దు చేయాలి తెలంగాణ లో చాకలి ఐలమ్మ,మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమల, రంగవల్లి, స్వర్ణక్క, బెల్లి లలిత లాంటి వీరనారి మణులకు పుట్టినిలు. ఎంతో పోరాట చరిత గల్ల తెలంగాణలో ఈ అందాల పోటీలను మహిళ లోకం అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ సంస్థల నుండి పెట్టుబడులకోసం తెలంగాణ ప్రభుత్వం ఆడవాళ్ళ అందాలను ఎర గా వేయడం శోచనీయం అన్నారు.మహిళలు నిత్యం అత్యాచార హత్యలకు బలవుతున్న తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి అందాల పోటీలు నిర్వహించడం తగదు. కనీస ఉపాధి కరువైన పేద మహిళలు కుటుంబాలను పోషించే బాధ్యత తీసుకుని రెస్టారెంట్లు , మద్యం బార్లు లో రాత్రి పూట కూడా పని చెయ్యడానికి సిద్ధపడుతున్నారు. అలాంటి చోట్ల వారిపై అన్ని రకాలు వేదింపులు , అత్యాచార హత్యలు జరుగుతున్నాయి. కూటికి లేని నిరుపేద మహిళల్లో కూడా అందం పట్ల శ్రద్ధను పెంచి వారి చేత కాస్మోటిక్స్ , పౌడర్లు , మేకప్ సామాన్లు కొనిపించాలని చూస్తున్నారు. పురుషుల శ్రమ మద్యం పాలైతే , మహిళల శ్రమ సౌందర్య సరుకుల పాలు చేస్తారన్న మాట. ఇక మహిళల్లో అందగత్తెలు అనాకరులు అనే విభజన పెంచి మహిళలలో ఆత్మన్యూనత భావాన్ని పెంచే కుట్రలు చేస్తున్నారు. ఈ న్యూనత భావానికి లోనైన మహిళలు తమ కూలి డబ్బుల్ని వీళ్ళ వ్యాపారాల్లో తగలేసే కుట్రలు పన్నుతున్నారు.అందమైన మహిళలకు కొన్ని ప్రమాణాలు నిర్ణయించి ఒకరిద్దరు సంపన్న వర్గాల మహిళల్ని.అందాల సుందరి పేరుతో ఎంచుకుని ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేస్తారు. అలాంటి ప్రమాణాలకు తూగనీ 90 శాతం మహిళల్ని అంద వికారులుగా ముద్రవేస్తూ మానసిక క్షోభకు గురిచేస్తారు.మీరు కూడా అందంగా ఉండాలంటే మా కాస్మోటిక్స్ వాడాలని పెద్ద ఎత్తున ప్రసారాలు చేస్తారు. వీళ్ల ప్రభావానికి లోనైన పురుషులు ఇవే ప్రమాణాలతో మహిళల అందాలను కొలవడానికి సిద్ధపడతారు. పెళ్లి చూపుల్లో కూర్చున్న మహిళల్ని వాళ్ళ చూపులతోటే ఆమె అందాన్ని కొలిచి అన్యాయంగా తిరస్కరిస్తారు.ఆమె అందంగా లేదని ముద్రలేస్తారు. అలా అనేక మంది చేత తిరస్కరించబడి , పెళ్లికి అర్హత లేని మహిళగా ముద్రవేస్తుంది ఈ సమాజం. ప్రేమ , పెళ్లి , సంసారానికి కూడా అందమే ప్రధాన అర్హతగా నిర్ణయించి మహిళల్ని అనర్హులుగా ముద్ర వేస్తుంది ఈ సమాజం.ఈ ముద్రల నుండి బయట పడడానికి మహిళలు అనివార్యంగా కాస్మోటిక్స్ వాడడానికి పూనుకుంటారు. బ్యూటీ పార్లర్ చుట్టూ తిరుగుతూ లక్షల రూపాయలు దారపోస్తారు. అందం పెరగలేదనే న్యూనత భావంతో మానసికంగా కుంగిపోయి అనారోగ్యం పాలవుతారు. నాసి రకం క్రీములను వాడడం ద్వారా తీవ్రమైన చర్మ వ్యాధుల బారిన పడుతున్నారు. బరువు తగ్గి నాజూకుగా కనిపించడం కోసం ఏవేవో పౌడర్లు తాగుతూ అనారోగ్యాల పాలై చివరికి ప్రాణాలు కోల్పోయిన వాళ్ళు లెక్కలేనంత మంది ఉన్నారు.140 దేశాలకు చెందిన మహిళలు మిస్ వరల్డ్ అందాల పోటీలలో పాల్గొన్ దానికి తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే ఈ పోటీల వల్ల మన తెలంగాణ సంస్కృతి విధ్వంసం అయ్యే ప్రమాదం ఉన్నది. టూరిజం పేరు మీద ఇక్కడ విచ్చల విడిగా మద్యం అమ్మకాలు జరుపుతారు. వినోదాల పేరుతో హద్దు పద్దు లేకుండా పబ్బులు , క్లబ్బులు తెరిచి విష సంస్కృతిని పెంచుతూ యువతను పెడ దారి పట్టించే ప్రమాదం ఉన్నది.మహిళలను అంగడి సరుకుగామార్చే వ్యాపార, వాణిజ్య లకు తోడు, ప్రభుత్వం సైతం మహిళల అందాల పై వ్యాపార ధోరణి అవలంభించడంసిగ్గుచేటు అన్నారు.చాకలి ఐలమ్మ పేరు యూనివర్సిటీకి మహాలక్ష్మి ్మ లాంటి పథకం మహిళలకు ప్రవేశపెట్టిన ప్రభుత్వం అందాల పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం మహిళల ఆత్మగౌరవన్నీ కించపరచడమే అని అన్నారు.ప్రపంచ అందాల పోటీలను రద్దుచేయాలనీ తెలంగాణ ప్రజా ఫ్రంట్ డిమాండ్ చేస్తుందని ఆకుల లలిత అన్నారు.



## సజావుగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టాలి

### జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

*మల్హర్ రావు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన చౌక ధరల దుకాణం నంబర్ 2512001ను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సన్నబియ్యం పంపిణీ చేయాలని తెలిపారు. కార్డుదారుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 6 కేజీలు చొప్పున సన్నబియ్యం ఇవ్వాలని డీలర్ కు సూచించారు. అనంతరం దుబ్బగట్టు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్ రా రైస్ మిల్ ను పరిశీలించి, ఖరీఫ్ 202425 సీజన్‌కు సంబంధించిన కస్టం మిల్లిడ్ రైస్ ప్రక్రియను వేగవంతంగా చేపట్టి నిర్ణీత సమయంలోపు పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, తహశీల్దార్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుల సహకారంతో ట్రై సైకిళ్ళు బహుకరణ

*కాళేశ్వరం,ఏప్రిల్ 10, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న తూనూరి సంయుక్త దివ్యాంగురాలికి ఇదే పాఠశాలలో సాంఘిక శాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయుడు అలువాల శ్రీధర్ మిత్రుల సహకారంతో వివిధ పాఠశాలల్లో దివ్యాంగ విద్యార్థినిలకు మొత్తం నాలుగు ట్రై సైకిళ్లను అందజేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాసరి అన్నపూర్ణ మాట్లాడుతూ అంకితభావంతో పని చేయడమే కాకుండా దివ్యంగా విద్యార్థినిల కష్టాలను అర్థం చేసుకొని వారికీ చేయూతనివ్వలానే గొప్ప సంకల్పం తో తోటి మిత్రుల సహకారంతో దాదాపు 3 లక్షల రూపాయల విలువ చేసే ట్రై సైకిళ్లను దివ్యంగ విద్యార్థినిలకు అందజేయడం గొప్ప విషయమని అన్నారు ఈ కార్యక్రమం లో విద్యార్థినిల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రేపు సూరారంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

### హాజరుకానున్న, పుట్ట, జక్కు శ్రీహర్షిణి

*మహాదేవపూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

రేపు శనివారం ఉదయం 10గంటలకు మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని రావి చెట్టు వద్ద రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని గురువారం ప్రకటన లో పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై ప్రారంభించనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, మాజీ జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షినిరాకేష్ హాజరవుతారని తెలిపారు. మండలంలోని అంబేద్కర్ సంఘ నాయకులు, కుల సంఘాల నాయకులు, మండల ప్రజలు, అభిమానులు, నాయకులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని సూరారం మాజీ సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి ప్రకటన ద్వారా కోరారు.

## నేడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహణ

*మహాదేవపూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*

సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషిచేసిన త్యాగధనులు పూజ్యులు దివంగత మహాత్మా జ్యోతిరావు పూలే గారి 198వ జయంతి వేడుకలను నేడు శుక్రవారం ఉదయం 9 గంటలకు మహాదేవపూర్ మండల కేంద్రములో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద జయంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని, పేరుపేరునా అన్ని దళిత బహుజన అనగారిన వర్గాల సంఘాలకు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు, స్వచ్ఛంద సంస్థలకు, అన్నీ శాఖల అధికారులకు ఆహ్వానంగా మన్నించి రాగలరని పత్రికా ప్రకటన ద్వారా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగాల రామయ్య, మండల అధ్యక్షులు మేరుగు లక్ష్మణ్ తెలిపారు.

## శివాలయ నిర్మాణానికి రూ 2 లక్షల విరాళాన్ని అందించిన దాతలు

*చిట్యాల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:*

మండలంలోని నవాబుపేట గ్రామంలో నిర్మిస్తున్న శివాలయానికి ఏలేటి రామయ్య పల్లి గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు రూ 2 లక్షల విరాళాన్ని అందజేసి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. ఇలేటి రామయ్య పల్లి గ్రామానికి చెందిన చెందిన కీర్తిశేషులు ఐలేటి నరసయ్య, లింగమ్మ, ముత్తయ్య ల జ్ఞాపకార్థం వారి వారసులైన కొత్తూరి వెంకటమ్మ, స్వామి రెడ్డి దంపతులు, వారి కుమారులు, కోడళ్ళు కొత్తూరి హేమ మల్లారెడ్డి, కొత్తూరి శిరీష డాక్టర్ నరసింహారెడ్డి, పుత్తూరి సుష్మ విజేందర్ రెడ్డి దంపతులు ఆలయ నిర్మాణానికి రూ 2.16 లక్షల రూ 16 వేల విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి కి అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు మోతుకూరి నరేష్, బిల్లా సత్యనారాయణ రెడ్డి, మండల రాఘవరెడ్డి, కాల్వ సమిరెడ్డి, బొమ్మ శంకర్, తీగల నాగరాజు, అనగాని రాజయ్య, తిప్పన వేణి రవి, ప్రధాన అర్చకులు రఘునందన్ దాతలు పాల్గొన్నారు.

## గ్యాస్ డెలివరీ బాయ్స్ అదనపు చార్జీలు వసూలు..!?

### హోటల్ టిఫిన్ సెంటర్లకు అధిక ధరలకు విక్రయం...

### "మంథని రవితేజ మాదిగ యువసేన మండల అధ్యక్షులు

*మహాదేవపూర్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త*



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఓ గ్యాస్ డెలివరీ బాయ్ అధిక వసుళ్లకు పాల్పడుతూ సొమ్ము చేసుకుంటు న్నారని మాదిగ యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ గురువారం ప్రకటనలో ఆరోపించారు. మండలంలోని డెలివరీ బాయ్స్ కనీసం డ్రెస్ కోడ్ వాడకుండా సర్వీస్ చేయడం మరియు గ్యాస్ డెలివరీ బాయ్స్ గ్యాస్ లను కనీసం ఇంట్లో తీసుకురాకుండా రోడ్డుమీదనే ఇచ్చి పోతున్నారని దీనితో పాటు అధిక వసూలు కూడా ఛార్జ్ చేస్తున్నారని అదే కాకుండా మండల కేంద్రంలోని హోటల్లు, టిఫిన్ సెంటర్లకు విక్రయిస్తూ అధిక వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు. ఈ తరుణంలో ఉన్నత అధికారులు గ్యాస్ డెలివరీ బాయ్స్ ఏం చేస్తున్నారని ఆరా తీయాలని హోటల్లో, టిఫిన్ సెంటర్లో అధికంగా ధరలతో గ్యాస్ సిలిండర్లను ఇస్తూ అత్యవసర సమయాల్లో ప్రజలకు ఇబ్బందులు ఉన్న గ్యాస్ సిలిండర్లు ఇవ్వకపోవడం ప్రజలకు ఇబ్బందిగా ఉందని వీటి పైన అధికారులు దృష్టి సారించి డెలివరీ బాయ్స్ సిలిండలను ఇంట్లో దింపి వెళ్లేలా అధిక వసూళ్ల చేయకుండా అధికారులు ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. అలా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మంథని రవితేజ డిమాండ్ చేశారు.

## పెంచిన అధిక ధరలను వెంటనే తగ్గించాలి.

హసన్ పర్తి, ఏప్రిల్ 10, (ప్రభాతవార్త).

కేంద్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల బతుకులను ఛిత్రం చేసే విధంగా ప్రవర్తిస్తూ, నిత్యవసర వస్తువుల ధరలను పెంచడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ గురువారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు మాట్లాడుతూ, పెంచిన అధిక ధరలను వెంటనే తగ్గించి సామాన్య ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల పై మోపిన పెట్రోల్ మరియు గ్యాస్ అధిక ధరలను వెంటనే తగ్గించాలని కోరారు. ఒక వైపు ప్రజలు ఇప్పటికే అనేక రకాల ధరలు పెరిగి జీవన వ్యవస్థ దెబ్బతినగా, మళ్ళీ ఇప్పుడు పెట్రోల్, గ్యాస్ రూపంలో సామాన్య ప్రజల నడ్డి విరిచే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఆలాగే దేశం లో బీజేపీ ప్రభుత్వం ఆధాని, అంబానీ లాంటి పెద్ద వ్యక్తులకు కొమ్ము కాస్తు నిరుపేదల జీవన విధానం ను ఆగమ్యాగోచారం చేస్తున్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే పెంచిన అధిక ధరలను రద్దు చెయ్యాలి లేని పక్షంల్లో రాబోయే రోజుల్లో ప్రభుత్వం కు తగిన గుణపాఠం ప్రజలు చెపుతారు అని అన్నారు. మండల కమిటీ సభ్యుడు పుల్ల అశోక్ ఆధ్వర్యంలో జరిగిన జూకంటి పద్మ., ఈర్ల సురేందర్, లింగయ్య, ఆనందం, రాజేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## హసన్ పర్తి లో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

హసన్ పర్తి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త.

వర్ధన్నపేట అభివృద్ధి ప్రదాత, పేద ప్రజల ఆశాజ్యోతి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మల్లీశ్వరిల 37 వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఎర్రగట్టుగుట్ట ఆంజనేయస్వామి ఆలయంలో పెద్ద ఎత్తున పూజ కార్యక్రమాలు నిర్వహించారు.. ఇలాంటి పెళ్లి రోజుల వార్షికోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పూజలు జరిపించారు. ఈ పూజ కార్యక్రమంలో 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కానిపర్తి కిరణ్, ఒకటోవ డివిజన్ సీనియర్ నాయకుడు దేవరకొండ అనిల్, మాజీ జెడ్పిటిసిలు విజమూరు వెంకటేశ్వర్లు, పోతరాజు ప్రభాకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, ఎర్రగట్టుగుట్ట చైర్మన్ ఆరెల్లి వెంకట స్వామి, మాజీ ఉపసర్పంచ్ బల్సుకురు శ్రీనివాస్, గొర్రె కిరణ్, పాక్స్ చైర్మన్ చల్ల గోపాల్ రెడ్డి, మూల తిరుపతి, మూల నర్సోత్తమ్ రెడ్డి, దేవస్థానం ధర్మకర్తలు కనపర్తి రాజు, కొండమీది సంతోష్, పెద్దమ్మ సురేష్, పెద్దమ్మ నరసింహ రాములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ళ మధు, జన్ను రమేష్, గరిగే రాజు, ఒకటవ డివిజన్ అధ్యక్షులు చిర నరేష్,మట్టెడ భరత్,మట్టెడ శ్రీరామ్, డబ్బా శ్రీను,కిరణ్ పాల్గొన్నారు.



## మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణం కోసం పింగిళి కళాశాల ఎన్సిసి క్యాడేట్లకు అవగాహన సదస్సు

ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం ఏప్రిల్ 10 :

స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా (అటోనోమస్) హనుమకొండ నందు ఈరోజున మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణం కోసం ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమోళి అధ్యక్షతన, కళాశాల ఎన్సీసీ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి 8(టీ)వ బెటాలియన్ కమాండర్ ఆఫీసర్ కల్నల్ రవీంద్ర కుమార్ రవి ముఖ్యఅతిథిగా మరియు "అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మేజర్ రేవతి ప్రభాకరన్ గౌరవ అతిథి" గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కల్నల్ రవీంద్ర కుమార్ రవి మాట్లాడుతూ ఈ సమాజంలో ప్రస్తుత యువతను తీవ్రంగా పట్టిపీడిస్తున్న సమస్య మాదకద్రవ్యాల సమస్య అని మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ఎన్సిసి క్యాడేట్స్ యొక్క పాత్ర ఎంతగానో ఉందని, వారు సమాజంలో జరుగుతున్న యువత కొత్త పోకడలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అనుమానాస్పద పరిస్థితులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లాల్సిందని కోరారు. ఈ సందర్భంగా సే నో టు డ్రగ్స్ ప్రచార పోస్టర్ను విడుదల చేశారు. అదేవిధంగా కళాశాలలో ఎన్సిసి మూడు సంవత్సరాల శిక్షణ పూర్తి చేసుకుని బయటకు వెళుతున్న కాడేట్స్ శుభ అభినందనలు తెలుపుతూ ఎన్సిసి సి సర్టిఫికెట్ పొందిన సీనియర్ క్యాడేట్స్ అందరికీ ఎన్సిసి బి మరియు సి సర్టిఫికెట్ల ద్వారా వచ్చే ఆర్మీ,కేంద్ర ప్రభుత్వ,రైల్వే డిపార్ట్మెంట్లో మరియు ఇతర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు.ఈ సందర్భంలో మేజర్ రేవతి ప్రభాకరన్ మాట్లాడుతూ పింగిళి కళాశాల ఎన్సిసి క్యాడేట్లు మిగతా క్యాడేట్ల కన్నా శిక్షణలో ఎంతో ముందున్నారని మెరుగైన ప్రతిభ కనబరిచారని కళాశాల అందిస్తున్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మరియు స్వశక్తితో ఎదగాలని సూచించారు. విద్యార్థులను ఉద్దేశించి వారి ప్రతిభ పట్ల ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ కళాశాల ప్రిన్సిపల్ చంద్రమోళి మాట్లాడుతూ కళాశాలలో ఎన్సిసి ప్రారంభించిన మూడు సంవత్సరాలలో మహిళ ఎన్సిసి క్యాడెట్లు ఎంతో శిక్షణ పొంది అన్ని రంగాలలో ముందుండి కళాశాలకు పేరు ప్రతిష్టలను తీసుకువస్తున్నారని ఇకముందు కూడా సమాజ నిర్మాణం కొరకు ముందుండాలని కోరారు. కళాశాల ఏంటి డ్రగ్ కమిటీ కన్వీనర్, కళాశాల ఎన్సిసి కేర్ టేకర్ డాక్టర్ బండారి సువర్ణ మాట్లాడుతూ కళాశాలలో ఎన్సిసి ప్రారంభించినప్పటినుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని శిక్షణ మరియు క్యాంపు వివరాలను తెలిపారు. ఎన్సిసి క్యాడేట్ల సహాయంతో నేటి ఆధునిక పోకడలు ఉన్న ఈ సమాజంలోని యువతను పట్టిపీడిస్తున్న మాదకద్రవ్య సమస్యను నిర్మూలించడంలో తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఇందుకుగాను కళాశాల విద్యార్థినీలు అందరినీ కలుపుకొని మాదక ద్రవ్యాల నిర్మూలనకోసం ప్రజలను, యువతను చైతన్య పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుహాసిని, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రేణుక, డాక్టర్ కల్పన, పి.డి సుజాత ,రమేష్ ,రఫీ ,వినయ్, ఎన్సిసి సీనియర్ అండర్ ఆఫీసర్ అవంతి,జూనియర్ ఆఫీసర్ దివ్యశ్రీ మరియు అందరూ ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.



## ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం.

శాయంపేట, ఏప్రిల్ 10, (ప్రభాతవార్త)

శాయంపేట మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెండు కుటుంబాలకు గుజ్జుల నర్సింగ రావు, అనోల సుధాకర్ అనారోగ్య కారణాలతో మరణించగా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆరే సంక్షేమ సంఘం అధ్యక్షులు గుజ్జుల రాజు మాట్లాడుతూ కుటుంబానికి ఐదు వేల చొప్పున రెండు కుటుంబాలకు పది వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరే సంక్షేమ సంఘం నాయకులు వజ్జీర్ శంకరరావు, ఎడ్ల బాబురావు, కాత్మండి రాజేశ్వరరావు, గుజ్జుల రవీందర్, కుడతాల రాజేందర్, లడే రాజ్ కుమార్, మురాల కిషన్ రావు, లక్ష్మణ్ రావు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.






## యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఉపన్యాస పోటీలు

ప్రభాతవార్త హన్మకొండ (విద్యా విభాగం) ఏప్రిల్ 10:

స్థానిక యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని డా. బీ.ఆర్ .అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ నందు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలను పురస్కరించుకని ఏప్రిల్ 12 వ తేదీన "భారత రాజ్యాంగ ప్రవేశికను ఎలా అర్థం చేసుకున్నారు?" అనే అంశం పై ఉదయం 10:00 గంటలకు ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నారు.ఈ పోటీలో పాల్గొన్న విజేతలకు మొదటి బహుమతిగా రూ.1200/ రెండవ బహుమతిగా రూ.800/ నగదు బహుమతులు ప్రదానం చేస్తారు.కావున విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు. ఉపన్యాస పోటీలో పాల్గొనే విద్యార్థులు తమ వివరాలను మొబైల్ నెంబర్ 7013372041 లేదా 9989443422 లో నమోదు చేసుకోగలరని కోర్స్ కో ఆర్డినేటర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం.

హసన్ పర్తి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త.

హసన్ పర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వేసవికాలం తీవ్రమవ్వడంతో వాహనదారులు, పాదా చారులు, వివిధ



పనులపై కేంద్రానికి వచ్చే గ్రామీణ ప్రాంత ప్రజలకు, వ్యాపారస్తులకు దాహార్తిని తీర్చుటకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆటో డ్రైవర్స్ తెలిపారు. కావున దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు అనవసరంగా త్రాగునీటిని డబ్బులతో కొనుక్కోకుండా చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని వారు కోరారు. స్థానిక కార్పొరేటర్ శివకుమార్ చలివేంద్రాన్ని ప్రారంభించగా జన్ను మొగిలి, దుప్పటి పోల్, లక్ష్మణ్, సదానందం, సమ్మయ్య, గూడెం రమేష్ తదితర డ్రైవర్లు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగ చిన్నారులతో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న కడియం కావ్య.

ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం ఏప్రిల్ 10 :

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తన పుట్టినరోజు వేడుకలను మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన మానసిక దివ్యాంగ చిన్నారులతో కలిసి తన క్యాంపు కార్యాలయంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య, చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. దివ్యాంగ చిన్నారులతో కొంత సమయం గడిపిన ఎంపీ వారి యోగక్షేమాలను, వారు ఏం చదువుతున్నారు, ఎందులో ప్రతిభ కలిగి ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ చిన్నారులకు స్వయంగా స్వీట్లు తినిపించారు. ప్రతి ఏడాది తన పుట్టినరోజు వేడుకలను మానసిక దివ్యాంగ చిన్నారులతో కలిసి జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని డా.కడియం కావ్య తెలిపారు.



# ముందుకు సాగని వంతెన పనులు నిలిచిన రాళ్ళవాగు, మారేడు కొండ బ్రిడ్జి పనులు

## బిల్లుల చెల్లింపుల జాప్యమే కారణమా ?

## త్వరలో పనులు ప్రారంభిస్తామంటున్న కాంట్రాక్టర్లు



**ములుగు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :**

ములుగు, వెంకటాపూర్ మండలాల్లోని వంతెన పనులు ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం ప్రజల సౌకర్యం కోసం మంజూరు చేసిన హై లెవెల్ బ్రిడ్జిల పనులు కాంట్రాక్టర్లు జాప్యం చేయడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వచ్చే వర్షాకాల సీజన్ వరకు పనులు పూర్తి చేయాలని మంత్రి సీతక్క, సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లను ఆదేశించినప్పటికీ వారు పనులు చేయడంలో నిరక్ష ్యం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే కాంట్రాక్టర్లు చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో పనులు ముందుకు పోవడం లేదని స్పష్టం చేస్తున్నారు. ములుగు మండలంలోని బండారుపల్లి సమీపంలో గల రాళ్లవాగు పై నిర్మిస్తున్న హైలేవల్ వంతెన నిర్మాణానికి గాను రూపాయలు 2 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పనులు టెండర్ దక్కించుకున్న ఓ సంస్థ పనులు చేపట్టకపోవడంతో ఆర్ అండ్ బి అధికారులు సదర్ కాంట్రాక్టర్కు నోటీసులు ఇచ్చి అగ్రిమెంట్ రద్దు చేయడం జరిగింది. ఇవే పనులను ఎటూరునాగారంకు చెందిన ఓ కాంట్రాక్టర్ దక్కించుకొని పనులు ప్రారంభించారు. మొదట పనులను చురుకుగా ప్రారంభించిన కాంట్రాక్టర్ గత మూడు నెలలుగా పనులు చేయకుండా నిలిపివేశారు. అలాగే వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీ మ్మదేవి పేట బూరుగుపేట గ్రామాల మధ్య ఉన్న మారేడుగొండ చెరువు మెత్తడి వద్ద ఉన్న హై లెవెల్ వంతెన నిర్మాణానికి గాను ప్రభుత్వ రూపాయలు కోటి 50 లక్షలు మంజూరు చేసింది. ఈ పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ మంత్రి సీతక్క ఆర్ అండ్ బి ఉన్నతాధికారుల సమక్షంలో పనులు ప్రారంభించారు. మొదట పనులు వేగవంతంగా ప్రారంభించిన సదరు కాంట్రాక్టర్ సగం వరకు పనులు పూర్తిచేసి బ్రిడ్జి స్లాబ్ను వేయకుండా ఆపివేశారు. ప్రస్తుతం గత 4 నెలల నుండి పనులు ఏమాత్రం ముందుకు పోవడం లేదు. వర్షాకాలం ప్రారంభమైతే వచ్చే వరదనీటికి మారేడు గొండ చెరువు ఒకేసారి నిండి మత్తడి ఉధృతంగా పోస్తుంది అప్పుడు బ్రిడ్జి లేకుండా ఉంటే ప్రజలు వెళ్లాలంటే నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఈ విషయాన్ని సదరు కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లి పనులు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించగా బిల్లుల చెల్లింపులు జాప్యమైతున్నందున పనులు చేపట్టడం లేదని తెలిపారు. ఏది ఏమైనా మరో వారం రోజుల్లో పూర్తిస్థాయిలో పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తానని కాంట్రాక్టర్ వివరించారు.




# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

## హాజరైన కాంగ్రెస్ నాయకులు

**మంగపేట ఏప్రిల్ 10, ప్రభాత వార్త**



మంగపేట మండలంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని మారుమూల గ్రామాలకు రోడ్లు వేయడమే లక్ష ్యంగా పనిచేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండవ రామకృష్ణ అన్నారు. మంగపేట గ్రామ పరిధిలోని పొదుమూరు గ్రామ ఎస్సీ వాడలో ముత్యాలమ్మ గుడి నుండి 25 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సిద్దంశెట్టి వైకుంఠం, మంగపేట మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు టీ వీ హిదయతుల్లా, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య, మెహబూబ్ ఖాన్, పూణెం ప్రశాంత్, తోట తిరుపతి, సంఘం కోటి, దామకూరి కృష్ణ, సయ్యద్ హుస్సేన్, చీర నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

# రైతుల ప్రాణం తీస్తున్న వడగళ్ల వాన

## పురుగుల మందు తాగిన రైతు

## ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతులు

**మంగపేట ఏప్రిల్10, ప్రభాత వార్త**

మంగపేట మండలంలో సోమవారం రాత్రి కురిసిన అకాల వర్షం రైతుల ప్రాణాలు తీస్తుంది. మండలం లోని మొట్లగూడం కు చెందిన యాలం నరసింహారావు (45). సోమవారం రాత్రి మండలంలోని నర్సింహాసాగర్, మొట్లగూడెం, మల్లూరు, కొత్త మల్లూరు గ్రామాల్లో భారీగా కురిసిన వడగళ్ల వానకు రైతులు తీవ్రంగా నష్టపోయాడు .మల్లూరు పంచాయతీ మొట్లగూడెంకు చెందిన యాలం నర్సింహారావు తనకున్న 5 ఎకరాల స్వంత భూమితో పాటు 15 యకరాలను కౌలుకు తీసుకుని మొట్లగూడెం, శనిగ కుంట రోడ్డు, నర్సింహా సాగర్ రోడ్డులో వరి, మిర్చీ, మొక్క జొన్న పంటలను సాగు చేస్తున్నాడు. మరో రెండు మూడు రోజుల్లో కోత కోయాల్సిన వరి, కోత దశలో ఉన్న మిర్చీ, ఇరుపు దశలో మొక్కజొన్న పంటలు సోమవారం కురిసిన అకాల వడగళ్ల వానకు పంట మొత్తం నేలరాలి తీవ్రంగా నష్టం జరిగింది.మంగళవారం పంటలను పరిశీలించేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, తహశీల్దార్, ఎంపీడీవోలతో పాటు అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులకు తనగోడు చెప్పి వాపోయిన నర్సింహారావు తనను ఎట్లాగైనా ఆదుకోవాలని వేడుకున్నాడు. రైతు గోడు విన్న అధికారులు ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. పంట కోసం చేసిన అప్పులను ఊహించుకున్న నర్సింహారావు వరి చేనులోకి వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. గమనించిన గ్రామస్తులు, బంధువులు వెంటనే ప్రైవేటు వాహనంలో మండల కేంద్రంలోని ఆసుపత్రికి తరలించి ప్రాథమిక వైద్యం అందించారు. అక్కడ నుండి 108 లో ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం వరంగల్ తరలించారు. రైతు నర్సింహారావు పరిస్థితి విషమంగా ఉందని భార్య లక్ష్మీ మ్మ, కొడుకు కళ్యాణ్, కూతురు కవిత, కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో అందరితో కలిసి మెలిసి తిరిగే నరసింహారావు పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డట్లు తెలుసుకుని దిగ్భ్రాంతికి లోనయ్యారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ములుగు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి వైద్యం పొందుతున్నారు.



# నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## లక్ష్మణబాబు



**మంగపేట ఏప్రిల్ 10, ప్రభాతవార్త.**

ఇటీవల కురిసిన భారీ వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న వరి పంటను గురువారం బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష ్మణ్ బాబు పరిశీలించారు. ములుగు జిల్లా మంగపేట మండలం నర్సింహాసాగర్ మల్లూరు తిమ్మంపేట శనగకుంట గ్రామాలలో గత మూడు రోజుల క్రితం కురిసిన భారీ వడగండ్ల వర్షానికి చేతికొచ్చిన వరి పంట మొత్తం నేలపాలై వడ్ల రాలిపోవడం జరిగిందని ప్రభుత్వ స్పందించి పంట నష్టపోయిన రైతులకు తక్షణ సహాయం చేయాలని ఆరుగాలం కష్టపడి పండించిన పంట నేలపాలైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని రైతులు అప్పులు తెచ్చి వ్యవసాయం చేస్తే అకాల వర్షానికి చేతికొచ్చిన పంట మొత్తం భూమి పాలు అయిందని ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జిల్లా అద్యక్షులు కాకులమర్రి లక్ష ్మణ్ బాబు డిమాండ్ చేశారు. వారి వెంట మంగపేట మండల అధ్యక్షులు కుడుమల లక్షీ ్మనారాయణ మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు తాటి కృష్ణయ్య ఎడ్లపల్లి నరసింహారావు మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్ ఎలవర్తి శ్రీనివాసరావు రాజమళ్ళ సుకుమార్ మాలికంటి శంకర్ మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య దంతనపల్లి నరేందర్ అల్లే జనార్ధన్ రాజా సాహెబ్ శీదీ హుస్సేన్ కర్రీ శ్రీను చదలవాడ శ్యాంబాబు కౌసర్ పాషా పాక్స్ వైస్ చైర్మన్ కాదబోయిన నరేందర్ గ్రామం పార్టీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ గ్రామ పార్టి ప్రధాన కార్యదర్శి రేసు రమేష్ యూత్ నాయకులు గౌని రమేష్ సీనియర్ నాయకులు బెల్లి కుమార్ రేసు యాకన్నా తోలం నర్సింహారావు నైనారపు కేశవులు కంద్రా వెంకటేశారావు గోసుల ఐలయ్య ఏటూరుగారం మండల సోషల్ మీడియా ఇంచార్జ్ జాడి భోజరావు,పూజారి సతీష్ బోడ ప్రసాద్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ములుగు అడిషనల్ కలెక్టర్ కు పుత్రోత్సాహం

## ఎంబిబిఎస్ పట్టా పొందిన పుత్రుడు సాహిత్

## సాహిత్ కు పలువురి అభినందనలు

**ములుగు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :**



ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ (పంచాయతీ రాజ్) ఎం. సంపత్ రావు కుమారుడు ఎం. సాహిత్ హైదరాబాదులోని గాంధీ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తి చేసుకొని శుక్రవారం రోజు డిగ్రీ పట్టా అందుకున్నాడు. అడిషనల్ కలెక్టర్ హాజరై తమ కుమారుడిని అభినందించాడు. వైద్య వృత్తిలో రాణిస్తున్న సాహిత్ ను పలువురు అభినందిస్తున్నారు. ఎంబిబిఎస్ పట్టా పొందిన నిలువెత్తు కుమారుడిని చూసి అడిషనల్ కలెక్టర్ పుత్రోత్సాహంతో సంతోషాన్ని బంధుమిత్రులతో పంచుకున్నారు.

# ములుగు బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా వేణుగోపాల చారి

**ములుగు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :**



ములుగు జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీ చక్రవర్తుల వేణుగోపాలచారీ , ప్రధాన కార్యదర్శి గా శ్రీ రంగోజు బిక్షపతి, ఉపాధ్యక్షులుగా శ్రీ మేకల మహేందర్, కోశాధికారిగా శ్రీ బానోత్ స్వామిదాస్, సంయుక్త కార్యదర్శి గా శ్రీ ఓరుగంటి రాజేందర్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి గా రాచర్ల రాజ్ కుమార్, ఈ సి మెంబర్లు గా మేకల అశోక్, రంగోజు సూర్యం ఎన్నుకోబడ్డారు. ఎలక్షన్ అధికారులు గా శ్రీ దామల్ల సుధాకర్ మరియు మంద విజయ్ కుమార్ నిర్వహించడం జరిగింది. బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# మసీదులో సీసీ కెమెరాల ప్రారంభం.

## ప్రారంభించిన పసర ఎస్ ఐ అచ్చు.కమలాకర్

**గోవిందరావుపేట ప్రభాత వర్త.**

గోవిందరావుపేట మండల కేంద్రంలో జమ మసీదులో ముస్లిం కమిటీ వారు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గురువారం నాడు పసర ఎస్సై అచ్చు కమలాకర్ ప్రారంభించారు. గోవిందరావుపేట గ్రామంలో నూతన జమా మసీద్ వ్యవస్థాపకుడు ఎండి అక్బర్,, మసీదులో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ప్రారంభించి ఎస్ ఐ కమలాకర్ మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో ముస్లింలు సొంత వ్యయంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. సీసీ కెమెరాలు నేర నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని,మీ పరిసర ప్రాంతాల్లో ఇవి ఏర్పాటు చేసుకోవడం వల్ల అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించేందుకు ఇవి చాలా ఉపయోగకరమని, మసీదు లో, కెమెరా ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం అని, మండలంలోని, అన్ని గ్రామాల్లో, ప్రధాన కూడళ్లలో, మరియు గ్రామాల్లోని ప్రతి షాపుల ముందు , సీసీ కెమెరాలు పెట్టుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని, కమలాకర్ తెలిపారు, సీ సీ కెమెరాల ఏర్పాటులో , మండలంలోని ప్రజలు, వ్యాపారస్తులు, యువత, సహకరించాలని తెలిపారు.

# యువత డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి

**మత్తుకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు.**

**ఏఎస్పీ శివం ఉపాధ్యాయ.**

ఏటూరునాగారం రూరల్,ఏప్రిల్ 10, ప్రభాత వార్త.

డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలిని యువత, విద్యార్థిని విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దనీ ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు.ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకుఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం డ్రగ్స్, పోక్స్ చట్టం, సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ముందుగా డ్రగ్స్ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ చేశారు. డ్రగ్స్ పై సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రేణుక అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన సదస్సు లో ఏఎస్పీ శివం ఉపాధ్యాయ మాట్లాడుతూ, డ్రగ్స్ సరఫరా చేయడం వాటిని తీసుకోవడం ద్వారా అనేక నష్టాలు యువత విద్యార్థులు సమస్యలు తెచ్చుకోవడం జరుగుతుంది అన్నారు. తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదు అన్నారు.ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి సారించాలని సూచించారు. చదువు కోవడం ద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యను



అభ్యసించే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి మంచి ఉద్యోగ అవకాశాలు అంది పోచుకోవడం జరుగుతుంది అన్నారు. చెడు వ్యసనాలకు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ సరఫరా చేసిన విక్రయించిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీస్ వారు తగు సూచనలు చేశారు. సిఐ అనుముల శ్రీనివాస్, ఫారెస్ట్ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రేణుక, డాక్టర్ సుమలత లు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చదువుపై దృష్టి సారించి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగుతూ స్వామి వివేకనంద లాంటి మహాత్ములను, ఆదర్శనీయులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలు అవరోధించి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలు.డ్రగ్స్ (మత్తు పదార్థాలు) వాడటం వల్ల ఆరోగ్యంపై, కుటుంబంపై, సామాజిక జీవితంపై, ఆర్థిక పరిస్థితులపై భారీ నష్టాలు జరిగే అవకాశం ఉంది. కొన్ని ముఖ్యమైన నష్టాలు ఇవీఆరోగ్య నష్టం.మత్తు పదార్థాలు శరీరంపై అనేక విధాలుగా దుష్ప్రభావం చూపిస్తాయి. ఉదాహరణకు, మానసిక ఆరోగ్యం (జ్ఞాపకశక్తి కోల్పోవడం, ఆందోళన, డిప్రెషన్) మరియు శారీరక ఆరోగ్యం (లివర్ డ్యామేజ్, కిడ్నీ ఫెయిల్యూర్, కంటి సమస్యలు) ప్రభావితం కావచ్చు.సామాజిక నష్టం.డ్రగ్స్ వాడటం వల్ల వ్యక్తి సామాజిక సంబంధాలు పతనమవుతాయి. కుటుంబం, స్నేహితులు, సహచరులు ఇబ్బంది పడతారు. ఉద్యోగాలు కోల్పోవడం, మానవ సంబంధాలలో మనోభావాలు అవమానంగా మారడం కూడా సంభవిస్తుంది.ఆర్థిక నష్టం.డ్రగ్స్ తీసుకునే వ్యక్తులు తరచూ ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇది ఆర్థికంగా భారంగా మారుతుంది. ఈ అలవాటు కొనసాగిస్తే ఆర్థిక పరిస్థితి దుర్గమై కుటుంబం కూడా దుస్థితిలో పడుతుంది.చట్టపరమైన నష్టం.డ్రగ్స్ వాడటం పర్యవేక్షణ లేకుండా అయితే చట్టం ప్రకారం శిక్షలు పడవచ్చు. మరికొన్ని సందర్భాల్లో, డ్రగ్స్ సరఫరా చేయడం కూడా నేరం.ఆత్మహత్య వాంఛ.ఎక్కువగా మత్తు పదార్థాలను వాడే వ్యక్తులు మానసిక ఒత్తిడి, కంగారు, నిరాశ కారణంగా ఆత్మహత్య ఆలోచనలను చేయవచ్చు.డ్రగ్స్ నుంచి బయటపడటానికి నెమ్మదిగా ఒక మెరుగైన మార్గం తీసుకోవడం, మద్దతు కోరుకోవడం అత్యంత అవసరం. అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్,ఎస్ఐ తాజుద్దీన్, డాక్టర్ సుమలత, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటయ్య, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తుడుం దెబ్బ బహిరంగ సభను జయప్రదం చేయండి

**చలో ఇల్లందు ఆదివాసి బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరణ.**

**ఎస్టి వర్గీకరణ కోసం కమిషన్ డిమాండ్ తో తుడుం దెబ్బ బహిరంగ సభ.**

**ఈనెల 17న ఇల్లందు బహిరంగ సభకు మందకృష్ణ మాదిగ రాక.**

**ఎమ్మార్పీఎస్ జాతీయ నేత నెమలి నర్సయ్యమాదిగ.**

గోవిందరావుపేట ప్రభాతవార్త.

పసర కొమురం భీమ్ చౌరస్తా లో గురువారం తుడుం దెబ్బ మండల అధ్యక్షులు గొంది కిరణ్ ఆధ్వర్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశాన్ని ముఖ్యఅతులుగా, ఎమ్మార్పీఎస్ నెమలి నరసయ్య మాదిగ, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింతకృష్ణ ఆదివాసి లు హాజరై చలో ఇల్లందు ఆదివాసి బహిరంగ సభ కరపత్ర ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానిఉద్దేశించి,ఎమ్మార్పీఎస్ నెమలి నర్సయ్య,మాదిగ తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శిచింత కృష్ణ మాట్లాడుతూ,పద్మ మంద కృష్ణమాదిగ పోరాటంతో గత సం.,రం ఆగస్టు ఒకటో తారీకు రోజున సుప్రీంకోర్టు ఎస్సీ ఎస్టీ ఉపకులాల్లో వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఎస్టీ వర్గీకరణ పై కమిషన్ నియమించాలని షెడ్యూల్ తెగలలో



విద్య ఉద్యోగ సంక్షేమ ఉపాధి, రాజకీయాల్లో ఒకే వర్గానికి సంబంధించిన వారు రాజకీయ ప్రాతినిధ్యాన్ని ఉద్యోగ అవకాశాల్ని పొందుతున్నారని 33 తెగల్లో ఉన్న అత్యంత వెనుక బడిన ఉన్న ఆదివాసి కోయ, గోండు కోలాం లకు ఉప కులాలైన, ఆదివాసి నాయకపోడ్ లు నష్టపోతున్నారని,ప్రధానంగా వేరే రాష్ట్రాలలో బీసీలుగా,ఎస్సీలుగా ఓసీలుగా, ఉన్నటువంటి ఈ రాష్ట్ర ఎస్టీలుగా ఆమోదించక గుర్తించబడ్డ వలసవాదులు లక్షలాదిమంది చుట్టుపక్క రాష్ట్రాల నుంచి వచ్చి అట్టడుగున అణగారిన వర్గం గా ఉన్నటువంటి ఆదివాసీల విద్యా, ఉద్యోగ, సంక్షేమ ఉపాధి,రాజకీయ రంగాల రిజర్వేషన్లను దోచుకుంటున్నారని దీనిని దృష్టిలో పెట్టుకొని ఎస్టీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు లో షెడ్యూల్ కులాలలోని 59 కులాలను ఉపకులాలతో ఆ కులాలలో అసమానతలు ఉన్నట్టుగానే షెడ్యూలు తెగలలో ఒకటి రెండు తెగలు మాత్రమే అన్ని రంగాలలో ముందు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి షెడ్యూలు తెగలలో కూడా వెంటనే కమిషన్ ఏర్పాటు చేసి షెడ్యూలు తెగలను ఏ బీసీడి లుగా వర్గీకరించి వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం మరియు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 5 వ షెడ్యూల్ ను అనుసరించి ఆదిమ మూలవాసులైన ఆదివాసి తెగలకు పూర్తిగా న్యాయం చేయాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని,రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఎస్టి వర్గీకరణ కమిషన్ నియమించి ఆదివాసి తెగలకు సంపూర్ణ న్యాయం చేకూర్చాలని వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయక పోడ్ హక్కుల పోరాట సమితి నాయకపోడ్ దెబ్బ వ్యవస్థాపక పొలిట్ బ్యూరో సభ్యులు బొల్లెం సారయ్యనాయక్ పోడ్, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్, జిల్లా కార్యదర్శి ఈక జగ్గారావు, ఆదివాసి ఉద్యోగుల సంఘం సీనియర్ నాయకులు ఆన్నెబోయిన కేశవరావు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యన్నగధుల మొగిలి, పసర మాజీ సర్పంచ్ ముద్దబోయిన రాము, మండల నాయకులు చింత విజయ్, వెంకట్ ప్రసాద్, అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి కోర్ కమిటీ సభ్యులు నక్క బుచ్చన్న, ఆదివాసీ మహిళ సంఘం జిల్లా నాయకురాలు సువర్ణపాక లక్ష్మీ, చింత మెనకబేడీ తదితరులు

ఏటూరునాగారం వార్త

## ఉద్యోగుల భద్రతకు శ్రీకారం

**ఎన్నడు లేని విధంగా సీఎండీ వినూత్న యాప్**

**ఉద్యోగుల భద్రతే సంస్థ లక్ష్యం**

**భూపాలపల్లి ఎస్ ఈ మల్సూర్ నాయక్**

**ములుగు డి ఈ నాగేశ్వరరావు**

ములుగు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త :



క్షేత్ర స్థాయిలో పని చేయు విద్యుత్తు ఉద్యోగుల భద్రతను మెరుగుపర్చడానికి టి జి ఎన్ పి డి సి ఎల్ సి ఎం డి ఆదేశానుసారం ఈ రోజు ములుగు డిగ్రీ కళాశాలలో ఎస్ ఈ ఆపరేషన్ భూపాలపల్లి శ్రీ మల్సూరు నాయక్ గారి అధ్యక్షతన ఐదు మండలాల (ములుగు,మాలపల్లి, వెంకటాపూర్,గోవిందరావుపేట మరియు తాడ్వాయి) విద్యుత్ ఉద్యోగులకు ఎల్ సి (లైన్ క్లియర్ ) అప్లికేషన్ మీద తర్ఫీదు ఇవ్వడం జరిగింది ... ఈ సందర్భంగా ఎస్ ఈ మల్సూర్ నాయక్ మాట్లాడుతూ ఉద్యోగుల భద్రతే పరమావధిగా నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు .. క్షేత్ర స్థాయిలో పనిచేయు సిబ్బంది లైన్ / పోల్ మీద పనిచేయు ముందు, తరువాత ఫోటోలు , సబ్ స్టేషన్ ఆపరేటర్ ఎల్ సి ఇచ్చేముందు కన్ఫర్మేషన్ సంబంధిత ఏ ఈ తో సమన్వయ పరుస్తూ పని చేయు విధముగా అప్ ను అభివృద్ధి చేశామని.. అతి త్వరలో ప్రతి పని ఆన్లైన్ లో నమోదు చేసిన తరువాత మాత్రమే పని చేయాలని సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో డి ఈ టెక్నికల్ మల్లేశం, డి ఈ ఆపరేషన్ ములుగు శ్రీ పులుసం నాగేశ్వరరావు ఏ డి ఈ ములుగు శ్రీ వేణుగోపాల్ 5 మండలాల ఏఈలు, విద్యుతు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక క్వారీ కోసం గ్రామసభ నిర్వహించాలి

**గిరిజనులు. గ్రామ సభ పెట్టడంలో అధికారుల నిర్లక్ష్యం**

మంగపేట ఏప్రిల్10, ప్రభాత వార్త

మంగపేట మండలంలోని కత్తి గూడెం గ్రామంలో ఇసుక క్వారీ నిర్మాణ కోసం గ్రామ సభను నిర్వహించాలని కత్తిగూడెం గ్రామానికి చెందిన గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.గురువారం మండలంలోని కత్తి గూడెంలో ఏర్పాటు చేసిన స్థానిక విలేకరుల సమావేశంలో గ్రామానికి చెందిన గిరిజనులు మాట్లాడుతూ ఇసుక క్వారీల ద్వారా గిరిజనులు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం సొసైటీలకు ఇసుక ఇసుక రీచ్ నిర్వహణ ఇస్తుంటే ఇప్పటి వరకు కత్తిగూడెంలో ఇసుక ర్యాంపు నిర్వహణ గురించి ఈ నెల 28వ తేదీన గ్రామ సభ నిర్వహిస్తాం అని సర్కులర్ ఇచ్చి అర్ధంతరంగా గ్రామసభ ను వాయిదా వేశా రని మళ్ళీ గ్రామ సభ నిర్వహిస్తామని చెప్పిన అదికారులు పట్టించుకోవడం లేదని ఇప్పటి వరకు ఎందుకు వాయిదా వేశారో కూడా అధికారులు సమాధానం చెప్పడం లేదని, ఒక అధికారి గ్రామ సభ నిర్వహిస్తాం అని చెప్పినా కూడా జిల్లా ఉన్నత అధికారి అడ్డుకుంటున్నారని, అధికారులు గ్రామసభ పెట్టకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిక రీచ్ నిర్వహణ కోసం గ్రామ సభ ఏర్పాటు చేయకపోవడం వెనక అంతర్యం ఏమిటని, గిజనుల ప్రశ్నించారు . గిరిజనులు ఆర్థికంగా ఎదగడం పట్ల అధికారులకు ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. గ్రామంలో ఇసుక రీచ్ నిర్మాణ కోసం గ్రామ సభ పెట్టాలని అధికారులు చుట్టూ కార్యాల చుట్టూ కాళ్ల అరిగేలా తిరుగుతున్న ఇప్పటి వరకు గ్రామసభ పెట్టడం లేదని అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామ సభను వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అదికారులను కలిసి వినతి పత్రం ఇచ్చారు.

# అర్హులైన వారందరికి సన్నబియ్యం అందించాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్**

**రాజీవ్ యువవికాసం పథకం**

**ధరఖాస్తుల పరిశీలన**

**నెల్లికుదురు,ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

అర్హులైన వారందరికి సన్నబియ్యం అందించాలి,రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు దారులకు తగిన సౌకర్యాలు కల్పించాలని,వచ్చే వేసవిలో ఎక్కడకూడ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్‌వత్సల్ టొప్పోతో కలిసి జిల్లాలో ఆకస్మిక పర్యటనలు చేశారు.గురువారం పర్యటనలో భాగంగా నెల్లికుదురు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న రాజీవ్ యువ వికాసం పథకం ధరఖాస్తుదారులు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను స్వయంగా కలెక్టర్ పరిశీలించారు. ధరఖాస్తుదారులకు కావల్సిన అన్ని ఏర్పాట్లను సేవా కేంద్రంలో ఏర్పాటు చేయాలని సూచించారు.





**డీలర్‌షాపు తనిఖీలో జిల్లా కలెక్టర్ :** మండల కేంద్రంలోని మద్ది బుజ్జమ్మ రేషన్ దుఖానం నెం 1లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్,జిల్లా పౌరసరఫరా అధికారి ప్రేమ్‌కుమార్‌తో కలిసి గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. రేషన్‌షాపులో ఉన్న పాత దొడ్డ బియ్యం నిల్వలు,కొత్తగా వచ్చిన సన్న బియ్యం నిల్వలను,లబ్ధిదారులకు పంపిణీ చేసిన సన్నబియ్యం వివరాలను ఈ పాస్ మిషన్‌తో సరిపోల్చుతూ నిల్వలను సరిచూశారు. షాపుకు సంబంధిత అథరైజేషన్, రికార్డులను,ఈ పాస్ మిషన్ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీలర్ బుజ్జమ్మతో మాట్లాడుతూ.. .ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అర్హులైన రేషన్‌కార్డు వినియోగదారులకు అందించాలని సమయపాలన పాటిస్తూ వినియోగదారులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండ పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహాశీల్దార్ కోడిచింతల రాజు,అర్ఐ పాష తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**ఖానాపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

అకాల వర్షం కారణంగా చేతికందొచ్చిన పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలో పంట అకాల వర్షం కారణంగా దెబ్బతిన్న పంటలను గురువారం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ పాఖాల ఆయకట్టు రైతులకు గత రెండు రోజులుగా కురిసిన వడగండ్ల వానవల్ల 200 కిలోమీటర్ల వచ్చిన గాలి భీబత్సంతో వరి పొలాల పొట్టలు పగిలి పూర్తిగా తెల్లకంకిగా మారాయని అన్నారు. పెట్టుబడులు మొత్తం అయిపోయి పంటలు చేతికొచ్చే సమయంలో రాళ్లవాన పడటం ఎంతో దురదృష్టమని వీరికి వెంటనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులే సర్వే చేయించి నష్టపోయిన ప్రతి రైతుకు 25వేల ఆర్థిక సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు పంటలు దెబ్బతిని ఇంతలా బాధపడుతున్న కూడాశాసన సభ్యుడు కాని, నాయకులు కాని స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల తరుపున వివిధ దశల్లో ఆందోళన చేస్తామని కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ ప్రాంత రైతులకు గతంలో కూడా ఇలాంటి నష్టం వాటిల్లినప్పుడు రాజకీయాలకు అతీతంగా నష్టం వచ్చిన ప్రతి రైతుకు ఇంటింటికి చెక్కుల పంపిణీ చేసిన ఘనత ఒక కేసిఆర్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఆందోళనలు ప్రారంభం కాక ముందే రైతులను ఆదుకోవాలని లేని యెడల పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బత్తిని శ్రీనివాస్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటరామ్ నర్సయ్య, ఎంపిటిసిలు, మాజీ ఎంపిటిసిలు గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లతో పాటు ముఖ్య నాయకులు రైతులు పాల్గొన్నారు.



# ప్రామాణికంగా సహకార సంఘాల పునర్విభజన చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

సహకార సంఘ మార్గదర్శకాలు ప్రామాణికంగా సహకార సంఘాల పునర్విభజన చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో సహకార సంఘాలు పునర్విభజనపై రెవెన్యూ, సహకార, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశు సంవర్థక, వరంగల్, కరీంనగర్ డిసిసిబి డిజిఎం, ఎజిఎంలతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహకార సంఘం మార్గదర్శకాల మేరకు 10 అంశాలను పరిగణనలోకి తీసుకుని10 నూతన సహకార సంఘాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. సహకార సంఘాలు ఏర్పాటు ద్వారా అన్ని గ్రామాల రైతులకు ప్రయోజనం కలగాలని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సహకార సంఘాలు సుదూరం ఉన్నందున ప్రజలకు సేవలు అందించడానికి ఇబ్బందులు వస్తున్నాయని, అట్టి ఇబ్బందులు గమనంలోకి తీసుకుని నూతన సహకార సంఘాలు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. నూతన సంఘాలు ఏర్పాటులో మూడు సంవత్సరాలు పాటు జరిగిన వ్యాపార లావాదేవీలు, ఆడిట్ నివేదికతో పాటు 9 అంశాలను తు.చ. తప్పక పరిగణలోకి తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్



నరాచించారు. సహకార సంఘాలు ఏర్పాటు ద్వారా రైతులకు ఇన్ పుట్ సబ్సిడీలు అందించి రైతుల ఆర్థికాభివృద్ధికి సహకారాన్ని అందించేందుకు బహుళ ప్రయోజన సహకార సంఘాలు ఏర్పాటు అవశ్యత అవసరమని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సహకార శాఖ అధికారి వాల్యానాయక్, పశుసంవర్థక శాఖ అధికారి డా కుమారస్వామి, వ్యవసాయ శాఖ ఎడిఏ బాపు, ఉద్యాన అధికారి సునీల్, మత్స్య శాఖ అధికారి విజయ్ కుమార్, నాబార్డు డిడిఎం చైతన్యరవి, కరీంనగర్, వరంగల్ డిసిసిబి సీఈఓలు సత్యప్రసాద్, వజీర్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# "హనుమద్విజయోత్సవం" చిన్న జయంతిని విజయవంతం చేయాలి

**-శ్రీ హనుమాన్ భక్తబృందం, శ్రీ చెన్నకేశవ ఉత్సవకమిటీ**

**కాటారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని చింతకాని గ్రామ ప్రజాప్రతినిదులు (తాజామాజీలు), అధికారులు, ప్రజలు, భజన, భక్తబృందానికిఅందరూ రేపు శనివారం రోజున "హనుమద్విజయోత్సవం" సందర్భంగా చిన్న జయంతిని పురస్కరించుకొని చింతకాని గ్రామంలో శ్రీ శ్రీ సీతారామలక్ష్మణ సహితుడైన శ్రీ అభయవీరహనుమాన్ స్వామి వారి 108 చాలీసా పారాయణం ఉదయం5.01 గంటల నుండి శ్రీ చెన్నకేశవస్వామి ఆలయంలో జరుగుతుందని శ్రీ హనుమాన్ భక్తబృందం, శ్రీ చెన్నకేశవ ఉత్సవకమిటీ గురువారం ప్రకటనలో పేర్కొంది. అలాగే మధ్యాహ్నం 12:30గంటల నుండి మహా అన్నప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. సాయంత్రం 4 గంటల నుండి స్వామి వారి శోభాయాత్ర ఊరేగింపు జరుగునని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మీవంతుగా మీకు తోచిన విధంగా వస్తు,ధన రూపేనా మీశక్తి కొలది సహకరించగలరని, అలాగే స్వామి వారి సేవలో పాల్గొని శ్రీ ఆంజనేయస్వామి కృపకు పాత్రులు కాగలరని మనవి చేయనైనదన్నారు. శ్రీచెన్నకేశవస్వామి దేవాలయం నుండి శోభాయాత్ర ప్రారంభమై పురవీదులగుండా శ్రీ అభయవీరహనుమాన్ ఆలయం మీదుగా మళ్ళీ శ్రీ చెన్నకేశవస్వామి వారి ఆలయం వద్దకు వచ్చును. కావున భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులై విజయవంతం చేయవలసిందిగా ఆలయ కమిటీ పేర్కొంది.

# చౌక దుకాణాలలో సన్నబియ్యం తీసుకోవాలి

**-కొత్తపల్లి చౌకదరల దుకాణం ఆకస్మిక తనిఖీ**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**కాటారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం కాటారం మండలం కొత్తపల్లి చౌకదరల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసి లబ్ధిదారులతో ముఖాముఖీ అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ తోడె మాధవరెడ్డి, అసంపల్లి దుర్గమ్మ లబ్ధిదారులను ఎన్ని కేజీలు సన్న బియ్యం ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. తాడే మాధవరెడ్డి నలుగురు కుటుంబ సభ్యులం ఉన్నామని, అందువల్ల తనకు 24 కేజీలు ఇచ్చారని తెలిపారు. అసంపల్లి దుర్గమ్మ ఇద్దరు ఉన్నందున తనకు 12 కేజీలు ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఒక్కొక్కరికి 6 కేజీలు చొప్పున సన్నబియ్యం ఇస్తున్నారని తెలిపారు. జిల్లాలో అన్ని చౌక దుకాణాలకు సన్న బియ్యం స్టాకు చేరిందని లబ్ధిదారులు సన్నబియ్యం తీసుకోవాలని సూచించారు. ఈ రేషన్ దుకాణంలో దాదాపు 90 శాతం బియ్యం పంపిణీ జరిగిందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 77 శాతం పంపిణీ జరిగినట్లు ఆయన తెలిపారు. బియ్యం తూకా వేసి లబ్ధిదారులకు అందచేశారు. తెల్లరేషన్ కార్డు దారులకు ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సన్నబియ్యం పంపిణీ పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడం ద్వారా బియ్యం పంపిణీ వ్యవస్థ పకడ్బందీగా జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సన్నబియ్యం అందాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బయో మెట్రిక్ ద్వారా బియ్యం సరఫరా వివరాలు నమోదు పరికరాన్ని పరిశీలించారు. అనంతరం రేషన్ కార్డు దరఖాస్తులు విచారణ పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిటి రామ్మోహన్, రేషన్ దుకాణ డీలరు బారిపాషా తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే గర్భిణీస్త్రీల ఆరోగ్యం

**ఖానాపురం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త**

గర్భిణీస్త్రీలు మోతాదులో పోషకాహారాన్ని తీసుకున్నప్పుడే పిల్లలు ఎలాంటి లోపం లేకుండా ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు మాధవి, వాసంతిలు అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం పోషణపక్షం కార్యక్రమంలో భాగంగా గర్భిణీల నమోదు కార్యక్రమం మూడు నెలల సంరక్షణ గురించి గృహ సందర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఏప్రిల్ 8వ తేది నుంచి ఈ నెల 22 వరకు పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీస్త్రీలకు మెడికల్ ఆఫీసర్ డా.జ్యోతి సమక్షంలో రక్తపరీక్షలు చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

# చిన్నతనం నుంచే క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పించాలి

### జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత డా.రామయ్య, ఎస్సై సతీష్‌ఘనంగా ఓపెన్ హౌస్, గ్రాడ్యుయేషన్ డే

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

మండల కేంద్రంలోని వేదవ్యాస ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోశాల వీరమల్లు ఆద్వర్యంలో ఓపెన్ హౌస్ మరియు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత డాక్టర్ కందాల రామయ్య మరియు స్థానిక ఎస్సై జక్కుల సతీష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సృజనాత్మకతను, ప్రాజెక్టుల ద్వారా వ్యక్తీకరించగా, తల్లిదండ్రులు మరియు ప్రముఖ అతిథులు కార్యక్రమాన్ని ఉత్సాహంగా వీక్షి ంచారు. అనంతరం డా రామయ్య మాట్లాడుతూ.. విద్యారంగంలో జరుగుతున్న మార్పులు, నూతన విద్యా విధానం, 21వ శతాబ్దపు నైపుణ్యాలు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, మరియు సమగ్ర అభివృద్ధి గురించి వివరించారు. విద్యార్థుల నైపుణ్యాల ప్రదర్శనపై ప్రశంసలు కురిపించారు. సమగ్ర అభివృద్ధికి శిక్షణా పద్ధతులు గురించి వివరించారు. పాఠశాలల్లో తల్లిదండ్రుల పాత్రపై పోషకులకు సలహాలు ఇచ్చారు. విద్యా రంగంలో డిజిటల్ టెక్నాలజీ ప్రాముఖ్యతను వివరించారు. సాధనకు కృషి విజయం స్వీయ పరిపుష్టికి మార్గమని అన్నారు. అనంతరం ఎస్సై సతీష్ మాట్లాడుతూ.. విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. విద్యార్థులకు చిన్నతనం నుంచే నైతిక విలువలు, క్రమశిక్షణ, శ్రద్ధ వంటి లక్షణాలను నేర్పుతూ ఉత్తమ పిల్లలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను వెలికితీసే వేదికలుగా నిలుస్తాయని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమ న్వయంతో బహుముఖాభివృద్ధి సాధ్యమవుతుందని, విద్యార్థులను ప్రోత్స హించడం మరియు వారి విద్యా పనితీరును మెరుగుపరచడం ఈ కార్యక్ర మం యొక్క లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులకు గుర్తింపుల ప్రదానం తదితర కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. పాఠశాల అగ్రగామిగా ఎదుగుతున్న దిశలో ఈ కార్యక్రమం ఒక మైలురాయి అని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ భాషబోయిన జగదీశ్వర్, యాజమాన్య సభ్యులు సూర్య ప్రకాశ్ రెడ్డి, పసునూటి రాజయ్య, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.






# గ్రేటర్ కార్పొరేషన్ ముందు వరంగల్ జిల్లా ఐ జె యు యూనియన్ సంబురాలు

*వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త :*

వరంగల్ జిల్లా ఐ జె యు నూతన కమిటీ బుధవారం ఏకగ్రీవంగా ఎన్నిక కాగా గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ఐ జె యు వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ రాం రాంచందర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున టపాసులు( బాంబులు) పేలుస్తూ సంబురాలు చేసుకున్నారు. అనంతరం పలువురు జర్నలిస్ట్ లు నూతన కమిటీ కి అభినందనలు తెలియజేస్తూ, నూతన కమిటీ జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గా ప్రసాద్, ఉపాధ్యక్షులు కుర్న వెంకటేశ్వర్లు, జన్ను స్వామి, జాయింట్ సెక్రటరీ బొమ్మగాని అశోక్, చింతనూరి రాజు, కార్యవర్గ సభ్యులు బాబర్, హుస్సేన్ పాషా, అక్రం సీనియర్ నాయకులు సంగోజు రవి, పిన్నా శివకుమార్, బుదారపు శ్రీను, బొడ్ల రవీందర్ నాద్, విజయ్ రాజ్, నయింపాషా, పెరుమాండ్ల మధుసూదన్, కందుల శ్రీధర్, దివ్వెల పూర్ణ చందర్, పారిజాతం సంతోష్ రాజేందర్, ఇస్మాయిల్, సాజిద్ పాషా, ఓంప్రకాష్, కూచన సంతోష్, గణేష్, బషీర్, జన్ను శ్యామ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం అధ్యాపకులు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రంను కలిసి ఉద్యోగు భద్రత కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్ట్ టైమ్ అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ వై.రాంబాబు మాట్లాడుతూ యూనివర్సిటీ పరిధిలోని వివిధ విభాగాలలో పని చేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ప్రత్యక్ష రిక్రూట్మెంట్ ఉద్యోగాలలో పార్ట్ టైం అధ్యాపకులను ఇంటర్నల్ అభ్యర్థులుగా గుర్తించి ఉద్యోగాలలో అవకాశాలు కల్పించాలన్నారు. పార్ట్ టైం, కాంట్రాక్టు అధ్యాపకులకు జాబ్ సెక్యూరిటీ ఇచ్చిన తర్వాతనే రిక్రూట్మెంట్ చేయాలన్నారు. పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా పదోన్నతి కల్పించాలన్నారు. రిక్రూట్మెంట్లో జీవో నెంబర్ 21లో కొన్ని మార్పులు చేయాలని కోరారు. వాటిలో డిగ్రీ కి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. డిగ్రీ మార్కులకు కాకుండా పోస్ట్ గ్రాడ్యుయేషన్ మార్కులకు ఎక్కువ వెయిటేజ్ ఇవ్వాలని కోరారు. జెఆర్ఎఫ్, యుజిసి నెట్, స్లెట్, సెట్ ఎంఫిల్ డిగ్రీల కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పీహెచ్డీకి వెయిటేజ్ మార్కులను 10నుండి 18మార్కులకు పెంచాలని తెలిపారు. జీవోనంబర్ 21లో పేర్కొన్న విధంగా ఏ,బి సెక్షన్‌లలో వచ్చిన మార్కులను కలిపి వన్ ఈస్ట్ 30నిష్పత్తి రేషియోలో నూతన రిక్రూట్మెంట్ లో పార్ట్ టైం అధ్యాపకులకు ఇంటర్వ్యూలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం స్పందిస్తూ మీ విషయాలను వైస్ ఛాన్సలర్ దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమములో జనరల్ సెక్రెటరీ డాక్టర్ నరేందర్ నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ దేవోజి నాయక్ డాక్టర్ కుమార్, డాక్టర్ సంజీవ్, డాక్టర్ భాగ్యమ్మ, డాక్టర్ వినోద, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ మోహన్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ప్రవీణ్, సుజాత, డాక్టర్ రాజేందర్, డాక్టర్ సుధీర్, డాక్టర్ సరిత, డాక్టర్ జోష్నా, డాక్టర్ సద్గుణ, డాక్టర్ యశోదర, డాక్టర్ శంకర్, రజిత, పూజిత, డాక్టర్ ఏసుదాసు, రజిని కుమార్, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# రుతుమతి అభియాన్ పోస్టర్ ఆవిష్కరణ

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :*

దేశ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళల సురక్షితమైన ఆరోగ్యం కోసమే (ఎబివిపి) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రుతుమతి అభియాన్ కార్యక్రమాన్ని రూపొందించిందని ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు అన్నారు. గురువారం కాకతీయ విశ్వవిద్యాలయంలోని పద్మాక్షి హాస్టల్ లో ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పూజ ఆధ్వర్యంలో నిర్వహించిన రుతుమతి అభియాన్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి




ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా విద్యార్థి పరిషత్ రుతుమతి అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు నెలసరి సమయంలో అనేక సమస్యల్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. ఆ సమస్యలను సరైన పద్ధతి లో ఎదుర్కొనే పరిస్థితి లేకనే అట్టడుగు వర్గాల మహిళలు ఆనారోగ్యాలు కోని తెచ్చుకొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే విద్యార్థుల నుండి సెఫ్టీ ప్యాడ్స్ సేకరించి గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలలకు అందజేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించడమే కాదు దేశ వ్యాప్తంగా పేద బడుగు బలహీన వర్గాల మహిళల ఆరోగ్యం కోసం ఆలోచిస్తూ ఎబివిపి అనేక సామాజిక స్వచ్ఛందం కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. అంతేకాదు నిస్వార్థంగా దేశం కోసం, ధర్మం కోసం, సమాజ హితం కోసం పని చేసే ఏకైక విద్యార్థి సంస్థ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేయూ ఎబివిపి ఇంచార్జీ నిమ్మల రాజేష్, అధ్యక్షుడు మేరుగు సాయి, నాయకులు డాక్టర్ ఆగపాటి రాజ్ కుమార్, గట్టు ప్రశాంత్, సంయుక్త , సాయి ప్రియ, ఎలేంద్ర, లడ్డూ, ఫణింద్ర తదితర విద్యార్థినిలు పాల్గొన్నారు.

# బీమ్ దీక్ష ముగింపు సభను విజయవంతం చేయాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :*

స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ గురువారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు ఏప్రిల్ 13న తేదీన జరగబోయే భీమ్ దీక్ష ముగింపు సభను విజయవంతం చేయాలని అన్నారు. భయ విమోచన దినోత్సవం భయాన్ని దహించు జ్ఞానాన్ని పెంచు భయ నిర్మూలనకై అభయం దేశ చరిత్రలో ప్రజా సంక్షేమానికై డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ ఆదేశించిన మార్గంలో పయనిస్తూ విద్యార్థుల కోసం నిరుద్యోగుల కోసం అదేవిధంగా బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక కార్యక్రమాలను కొనసాగిస్తూనే జ్ఞాన సమాజమే అంతిమ లక్ష్యంగా పనిచేస్తున్న ఏకైక నెట్వర్క్ స్వేరోస్ అని ఎల్తూరి సాయికుమార్ స్వేరో అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని ఎక్స్ రోడ్డు వద్ద ఏప్రిల్ 13 సాయంత్రం 6 గంటలకు జరగబోయే భీమ్ దీక్ష బయ విమోచన దినోత్సవం ముగింపు సభను విద్యార్థులు మరియు నిరుద్యోగులు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రజలందరూ భయాలను వీడి సాధించాల్సిన గమ్యాలను లక్ష్యాలను చేర్చుటకు సంసిద్ధం అవుతూ జ్ఞానవంతమైన సభను ప్రతి ఒక్కరూ బాధ్యతతో వెళ్దాం భయాన్ని నిర్మూలిద్దాం అనుకున్న లక్ష్యాలను చేరుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో రత్నాకర్ సాత్విక్ , తానేష్ , మహేష్, విజయ్ ,గణేష్, సురేష్ , వినయ్ ,మోజేష్ ,సతీష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## పిడుగుపాటులకు పాడి పశువులు మృతి

బచ్చన్నపేట, ఏప్రిల్ 10 (ప్రభాతవార్త :





ఉరుములు మెరుపులతో కూడిన అకాలవర్షంతో పిడుగు పడడంతో ఓ రైతు దుక్కిదున్నె కాడెద్దుతో పాటు పాడి గెదే మృతి చెందిన సంఘటన మండలంలోని కట్కూర్ గ్రామంలో చోటు చేసుకుంది. కట్కూరు గ్రామ రైతు మర్రి కింది ఎల్లయ్య చెందిన వ్యవసాయ బావి వద్ద కురిసిన వర్షంతో పిడుగులు పడడం వల్ల అట్టి రైతుకు చెందిన రెండు కాడెద్దులు ఒక పాడిపశువు బర్రె మృతి చెందినాయి. సుమారుగా రెండు లక్షల వరకు నష్టం జరిగింది.తన కాడెద్దులను నమ్ముకోని జీవనం సాగిస్తున్న రైతు కాడెద్దులు మృతి చెందడంతో రోద్దున పడ్డ పరిస్థితి ఏర్పడింది అని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతును ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**- బాధిత రైతును పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా :**

బచ్చన్నపేట మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన మర్రికింది ఎల్లయ్య అనే రైతుకు చెందిన రెండు ఎద్దు, ఒక్క బర్రె పిడుగుకు గురై మృతి చెందాయి. ప్రకృతి విపత్తుకు జరిగిన ఘటనతో రైతుకు తీవ్ర నష్టం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించి గురువారం బాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక తహసీల్దార్‌తో మాట్లాడి, ప్రభుత్వం తరఫున వెంటనే నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎల్లయ్య వంటి సామాన్య రైతులకు ఇలాంటి విపత్తులు జీవనాధారాన్ని కోల్పోయే పరిస్థితులను తెచ్చిపెడుతున్నాయన్నారు. ప్రభుత్వ సహాయంవెంటనే అందే దిశగా తాను కూడా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భావండ్ల కృష్ణంరాజు,ముసిని రాజు పాల్గొన్నారు.

## పంటలకు నీరు అందించే బాధ్యత నాదీ

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

జనగామ రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :



జనగామ మండలం పెంబర్తి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కూడా పెంబర్తి రైతులు ఈ యాసంగికి బొమ్మకూరు నుండి కుడి కెనాల్ ద్వారా నీళ్లు అందటం లేదనీ తన దృష్టికి తీసుకవచ్చారన్నారు. కొంతవరకు ప్రయత్నం చేశామని, కానీ అందలేదని దీంతో కొన్ని పంటలు ఎండిపోయినయ్ అన్నారు.దేవాదుల్లో 3వ పేస్ మోటార్లు మొదలైందని, మొదటి పేస్ 350 క్యూసెక్కులు ఉంటుందని, రెండవ పేస్ 550క్యూసెక్కులు ఉంటుందని,3వ పేస్ 1800క్యూసెక్కులతో నీరు వస్తుంది తెలిపారు. ప్రస్తుతం ఒకటోవ పేస్ ఇప్పుడు మొదలైందని, రెండొవది ఒక నెలలో స్టార్ట్ అవుతుందని, మూడోవది రెండు నెలలో స్టార్ట్ అవుతుందని తెలిపారు. భవిష్యత్‌లో రెండు పంటలకు నీరు వస్తుందని, రాకపోతే అధికారులతో నేను కూడా మాట్లాడుతానని, మీకు ఏ సమస్య వచ్చినా రెండు రోజులు ముందు నా దృష్టికి తీసుకరండి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాల్దే విజయ సిద్దిలింగం, గోదల వంశీధర్ రెడ్డి, బండ్రు సిద్దులు శివరాజ్ యాదవ్, మహేందర్ రెడ్డి డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ, నాయకులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ, నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ఈ ప్రభుత్వం.. పేదల ప్రభుత్వం..

**- సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఈ ప్రభుత్వం.. పేదల ప్రభుత్వం అని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. గురువారం జిల్లాలోని ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రైతు వేదికలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య రెడ్డిలతో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈసందర్భంగా వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన 74మంది



లబ్ధిదారులకు 74లక్షల రూపాయల విలువ చేసే కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం వరమన్నారు. పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు.ఉగాది రోజున ముఖ్యమంత్రి ఆహార భద్రత కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీని కూడా ప్రారంభించారని గుర్తు చేశారు. పేదలు కడుపునిండా తినాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, లబ్ధిదారులు ఈ పథకాన్ని జాగ్రత్తగా సద్వినియోగించుకోవాలని, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామని వెల్లడించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని కొత్తగా ప్రారంభించిందని, నిరుద్యోగ యువతీ, యువకులు తమ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవాలని, ఈనెల 14వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఈ అవకాశాన్ని ఆసక్తి గలవారు వినియోగించుకోవాలని కోరారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్ఐ సతీష్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**- రైతులు సన్నబియ్యం సాగు ఎక్కువచేయాలి**

**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ధాన్యం కొనుగోళ్లలో రైతులు దళారులను నమ్మి, వారికి అమ్మి మోసపోవద్దని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతులకు విజ్ఞప్తి చేశారు.గురువారం జిల్లాలోని ఘనపూర్ నియోజకవర్గంలోని తానేదార్ పల్లి గ్రామంలో శ్రీ వేంకటేశ్వర గ్రామైఖ్య సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య రెడ్డిలతో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూధాన్యం కొనుగోళ్లలో దొడ్డు రకం, సన్న రకం, ఎట్టి పరిస్థితుల్లోనూ కలవకూడదని, రెండింటి కళ్లాలు వేరుగా ఉండాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కేంద్రానికి రాగానే అదే రోజున మిల్లులకు తరలించాలని సూచించారు. గత ఖరీఫ్ సీజన్ లో జిల్లాలో 7698 మంది రైతులకు రూ.14కోట్ల 39లక్షల సన్న బియ్యం బోనస్ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే యాసంగికి కూడా రూ.500 బోనస్ ఇవ్వనుందని, సన్నాలకు రూ.2320మద్దతు ధరతో రూ.500 బోనస్ అదనంగా అందిస్తోందన్నారు.సన్నాలకు బోనస్ ఎందుకు అంటే రైతులు సన్న బియ్యం సాగు ఎక్కువగా చేయాలనే ఉద్దేశంతో పెట్టుబడిని ఇస్తోందని పేర్కొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో మొదటి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించుకున్నామని, ధాన్యం కొనుగోళ్లలో జిల్లా మూడో స్థానంలో ఉందని, రైతులు ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధరకు విక్రయించుకోవాలని, మధ్యవర్తులకు ఎవరూ కూడా అమ్ముకూడదని, తేమ17 శాతంగా ఉండాలని కోరారు.ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్‌లను సక్రమంగా నిర్వహించాలని, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలని, తద్వారా రైతుల ఖాతాల్లోకి నగదు జమ అవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకన్న, డీసీఓ రామారావు నాయక్, డీఆర్డీఏ వసంత, డీఎం సీఎస్ హాతీరాం, ఏసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, గృహ నిర్మాణ పీడీ మాతృనాయక్, ఎంపిడిఓ విజయ శ్రీ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డీటీ సీఎస్ లు శ్రీనివాస్, దేవా, ఆర్ఐ సతీష్, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అవగహన లేని ప్రభుత్వం.. పట్టింపు లేని అధికారులు

**-గుడిచెరువు మొదటిసారి ఎండిపోయింది**

**- నీరు తీసుకవచ్చేందుకు కృషి చేస్తా**

**-ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి**

బచ్చన్నపేట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో, కొడవటూరు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జనగామ ఎమ్మెల్యే డా పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ నల్లనాగుల వెంకటాచారితో కలిసి ప్రారంభించారు. యాసంగిలో పండే పంట దారిదాపుగా 30శాతం వరకే చాలా తక్కువ పంట పండిందన్నారు. వానాకాలంలో చెరువులు నింపుకోకపోవడం, యాసంగిలో మోటార్లు 34 రోజులపాటు



ఆపేయడం వల్లే ఈ పరిస్థితి నెలకొందన్నారు. ఒక పద్ధతి, అవగాహన లేకుండా అధికారులు కూడా పట్టించు కోకపోవడం వలనే ఈ ఇబ్బంది జరిగిందన్నారు. బచ్చన్నపేటకు రావాల్సిన నీరు ఈసారి అందలేదని, మండలంలోని ప్రసిద్ధ గుడిచెరువు మొదటి సారి ఎండిపోయిందన్నారు. ఇక మూడో దశ దేవాదుల ప్రాజెక్టు నుంచి 1800 క్యూసెక్కుల నీటిని అందించేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మోటార్లు ఆన్ చేయించారని, టన్నెల్ పనులు పూర్తయ్యాయి..ఇటీవలే ఒక మోటార్ ప్రారంభమైందని, నెల రోజుల్లో రెండవ మోటార్ కూడా పనిచేయనుందని, వానాకాలంలో వర్షాలు పడ్డా లేకపోయినా, ఉన్న చెరువులను నింపుకునేలా ఏర్పాట్లు చేస్తానన్నారు. మూడో దశ దేవాదుల ప్రాజెక్టు నుంచి నీరు తీసుకురావడానికి కచ్చితంగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ధాన్యం నాణ్యతగా వచ్చిన రైతులకు మద్దతు ధర కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, ప్రస్తుతం ప్రభుత్వం సన్న వడ్లకే మాత్రమే బోనస్ ఇస్తున్నప్పటికీ, దొడ్డురకం వడ్లకు కూడా ఇవ్వాలని రైతుల తరుపున ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో పిఎసిఎస్ పులిగిల్ల పూర్ణచందర్, పిఎసిఎస్ డైరెక్టర్ గడిపె ప్రభాకర్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షుడు ధూడల కనకయ్యగౌడ్, బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిదులు జితేందర్ రెడ్డి, మల్లారెడ్డి, కర్ణం వేణుగోపాల్, భావండ్ల కృష్ణంరాజు, ప్రతాప్ రెడ్డి, గాలి తిరుపతి, హరిప్రసాద్, శ్రీదుర్గ ,ప్రియాంక, వివోఎలు వాణి, శోభ, మహేశ్వరి, మమత, కవిత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ స్వీపర్లకు వేతనాలు ఇవ్వాలి

**-బిఆర్‌టియు ఆధ్వర్యంలో**

**ఆర్డీవోకు వినతిపత్రం**



నర్సంపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లకు 9 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలని బిఆర్టియు ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ ఇంకా వారం రోజులు అయితే ప్రభుత్వ పాఠశాలలకు వేసవి సెలవులు ఇస్తున్నారని అయినా నేటికి కార్మికులకు జీతాలు అందకపోవడం దారుణమని అన్నారు. చాలాచాలని వేతనంతో పనిచేస్తూ కుటుంబ భారాన్ని మోస్తున్న సమయానికి వేతనాలు అందక కార్మిక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని అన్నారు. వేతనాలు అన్ని జిల్లాల్లో ఇచ్చి కేవలం వరంగల్ జిల్లాలో ఉన్న కార్మికులకు రాకపోవడం విద్యా అధికారులు, జిల్లా కలెక్టర్ సమన్వయ లోపం వల్ల జాప్యం జరుగుతుందని వెంటనే విద్య ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి కార్మికులకు వేతనాలు ఇచ్చే విధంగా చూడాలని ఈ సమస్యను త్వరలోనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు జిల్లా నాయకులు కొల్లూరి లక్ష్మీనారాయణ, నాయకులు గొరె విజయ, రమాదేవి, లక్ష్మి, మౌనిక, రజిత, అనిత తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారి సామాగ్రి పట్టివేత

నర్సంపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



పట్టణంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి గుడుంబా తయారి సామాగ్రిని పట్టుకున్నట్లు ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళితే పాకాల క్రాస్‌రోడ్డులో గల సంతోషిమాత కిరాణంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించగా 250 కేజీల చెక్కర, 80 కేజీల బెల్లం, 20 కేజీల పటిక, 40 డ్రైఈస్ట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని మల్యాల మధుపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసి రూ. 60వేల జరిమాన విధించినట్లు బైండోవర్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

## పంట నష్టంపై అధికారుల సమీక్ష

నర్సంపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



ఇటీవల ఈదురుగాలులతో పంట నష్టంపై అధికారులతో ఆర్డీవో పీ.ఉమారాణి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నర్సంపేట డివిజన్‌లో వీచిన ఈదురు గాలులకు వర్షానికి పంటలు నష్టపోయిన క్షేత్రాలలో క్షేత్రస్థాయి అధికారులు పర్యటించి ప్రాథమిక పంట నష్ట అంచనా నివేదిక జిల్లా అధికారులకు నివేదించారు. నల్లబెల్లి మండలంలో వరి 10 ఎకరాల్లో, మొక్కజొన్న 70 ఎకరాల్లో, ఖానాపురం మండలంలో వరి 140 ఎకరాల్లో, మొక్కజొన్న 22 ఎకరాల్లో నష్టం వాటిల్లినట్లుగా ప్రాథమిక సర్వేలో పేర్కొన్నారు. ఇదే విషయమై ఖానాపురం, నల్లబెల్లి మండల వ్యవసాయ అధికారులు, తహసీల్దార్ల ద్వారా విచారణ చేయగా నర్సంపేట డివిజన్ పరిధిలో వరి 150 ఎకరాల్లో మొక్కజొన్న 92 ఎకరాల్లో ప్రాథమికంగా పంటలకు నష్టం వాటిల్లినట్లుగా నిర్ధారించారు. ఇట్టి విషయమై నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పంట నష్టం నివేదికను పూర్తి స్థాయిలో అంచనావేసి రైతులకు సరైన న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులకుఆ దేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు కే.దామోదర్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గురిజాల బీరన్నగుడి నూతన చైర్మన్‌గా ఈర రాజ్‌కుమార్

నర్సంపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



నర్సంపేట మండలం గురిజాల గ్రామ బీరన్నగుడి ఆలయ కమిటీ నూతన చైర్మన్‌గా ఈర రాజ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆలయ ప్రాంగణంలో వరంగల్ ఉమ్మడి జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ మమత ఈరరాజ్‌కుమార్, బీరన్నగుడి చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేయించారు. రాజ్‌కుమార్‌తో పాటు డైరెక్టర్లుగా అల్లి అనిల్, ద్యాక కుమారస్వామి, బాలుక బాబు, కారు లక్ష్మిలను కూడా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా బీరన్న గుడి నూతన కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన ఈర రాజ్‌కుమార్ మాట్లాడుతూ గుడి అభివృద్ధి కోసం భక్తుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతానని ఆయన హామీ ఇచ్చారు. చైర్మన్‌గా ఎన్నికకావడానికి సహకరించిన కుల బాందవులకు పెద్ద మనుషుల కంకల ఒనప్పా, అన్న రాజమల్లు, అల్లి అయిలయ్య, ద్యాక బిక్షపతి, కురుమ సంఘం అధ్యక్షులు ద్యాక శ్రీనివాస్, కమిటీ మెంబర్స్ బొట్టుపెద్ద మనుషులందరికి రాజ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిపూజారి అన్న మండల కుమారస్వామిలతో పాటు గ్రామ నాయకులు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేతనాలు చెల్లించడంలో జాప్యం తగదు

**-సిఐటియు మండల కన్వీనర్ రమేష్**

చెన్నారావుపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లింపులో జాప్యం తగదని సిఐటియు మండల కన్వీనర్ జన్ను రమేష్ అన్నారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీవాణికి గ్రామపంచాయతీ సిబ్బంది పలు సమస్యలతో కూడిన వినతిపత్రం గురువారం అందించారు. అనంతరం మండల కన్వీనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బంది యొక్క సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ సిబ్బంది యొక్క సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ సిబ్బంది, బకాయి వేతనాలు చెల్లించాలన్నారు. జీవో నెంబర్ 51ని సవరించాలని, మల్టీ పర్పస్ వర్క్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల ఇన్సురెన్స్, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. మరణించిన కార్మికుని దహసన సంస్కారాలకు 20వేలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జీపీ మండల అధ్యక్షుడు దూడయ్య, రాజు, రాజేందర్, మల్లయ్య, వీరేషం, రమేష్, సురేష్, రాజు, శ్రీను, లింగయ్య, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకులో ఉచిత కంటివైద్య పరీక్షలు

నెక్కొండ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకులో ఘనంగా జిల్లా కేంద్రంలోని వైద్య హాస్పిటల్‌లో సంయుక్తంగా గురువారం ఆవరణంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అన్ని వరంగ్లా ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇండియన్ బ్యాంక్ మేనేజర్ నరేష్, భరత్, కంటి హాస్పిటల్ కోఆర్డినేటర్ సతీష్, శరత్ కంటి హాస్పిటల్ ఆప్తమాసిస్ట్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.






## గర్భిణీలు పోషక ఆహారాన్ని తీసుకోవాలి

నర్సంపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



గర్భిణీలు పోషకాహారాన్ని తీసుకొని ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సిడిపివో మధురిమ అన్నారు. గురువారం అంగన్‌వాడి సెంటర్‌లో పోషకపక్షంలో భాగంగా 1000 డేస్ ప్రోగ్రాం చేశారు. గర్భిణీ నమోదు అయినప్పటి నుండి పిల్లవానికి రెండు సంవత్సరములు పూర్తి అయ్యేవరకు పోషకాహారం ఎలాంటివి తీసుకోవాలని తల్లులకు, సిడిపివో మధురిమ మేడం వివరించారు. గర్భిణీలకు హెల్త్ చెకప్ చేసి డా.నాగరాజు సూచనలు ఇచ్చారు. గర్భిణీని కొత్తగా ఎర్లీ రిజిస్ట్రేషన్ చేశారు. ఆరు నెలల పాపకు అన్నప్రసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ శ్రీలత, ఏఎన్ఎం సునిత, అంగన్వాడీ టీచర్లు బత్తిని శిరీష, ఆశలు, విజయ, అంగన్వాడీ టీచర్లు బత్తిని శిరీష ఆశలు, విజయ, మంజుల, గర్భిణీలు, బాలింతలు బాలామృతం, పిల్లల తల్లిదండ్రులు కిషోర బాలికలు పాల్గొన్నారు.

## ధరల పెంపుతో పేద ప్రజలపై పెనుభారం

నర్సంపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



వంటగ్యాస్, చమురు ధరను పెంచి దేశ ప్రజలపై కేంద్ర ప్రభుత్వం పెనుభారాన్ని మోపుతుందని సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా నర్సంపేట డివిజన్ కార్యదర్శి అందూరి రాజు అన్నారు. గురువారం కేంద్ర బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్, పెట్రోల్, డిజిల్ ధరలను తగ్గించాలని (సిపిఐఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో గ్యాస్‌సిలెండర్‌తో నెక్కొండ రోడ్డులో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ధరలను తగ్గించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ డివిజన్ నాయకులు లాలు, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు దార లింగన్న, స్వరూప, సులోచన, రమ, డివిజన్ నాయకులు రాజేందర్, మనోహర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్వయ్యపల్లి అంగన్‌వాడి కేంద్రంలో పోషణ పక్వాడ

నల్లబెల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



అర్వయ్య పల్లి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా కవల పిల్లలకు అన్నప్రసన కార్యక్రమం నిర్వహించారు. కొత్త గర్భిణీ నమోదు, చిను ధాన్యాల ఉపయోగాలు, ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్, గ్రామ కార్యదర్శి ప్రభుత్వ టీచర్లు, ఆరోగ్య శాఖ, సిబ్బంది, గ్రామ అంగన్వాడీ టీచర్లు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.




# ఆదాయ మార్గాలను పెంచుకోవాలి



భూపాలపల్లి, ఎప్రిల్10, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటికి వచ్చే అన్ని ఆదాయ మార్గాలను సక్రమంగా సద్వినియోగం చేసుకొని పట్టణ అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సహకరించాలని ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం భూపాలపల్లి మున్సిపాలిటి కౌన్సిల్ హాల్‌లో ప్రత్యేక అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఆదాయాన్ని పెంచుకున్నప్పుడే పట్టణ అభివృద్ధి జరుగుతుందన్నారు. పట్టణంలోని 30 వార్డులలో ప్రజలను భాగస్వామ్యం చేసి నూరు శాతం పన్ను వసూలుకు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. ముఖ్యంగా అంబేద్కర్ సెంటర్, జయశంకర్ సెంటర్, గణేష్‌చౌక్, మంజూర్‌నగర్ సర్కిల్‌లను భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని విస్తరణ పనులు చేపట్టాలని సూచించారు. మున్సిపాలిటి పరిధిలో ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవాలని కోరారు. వేసవి కాలంను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులను ఆదేశించారు. వివిధ అభివృద్ధి పనులలో పురోగతి లేదని ఎంఎల్ఏ ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులలో జాప్యం జరిగితే సహించేది లేదని, గుత్తేదారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అదే విధంగా బుద్ధారం నుండి కొడవటంచ, పందిపంపుల నుండి దూదేకులపల్లి, సింగారం నుండి దూదేకులపల్లి వరకు బీటీ రోడ్డు పనులకు అటవీశాఖ అనుమతులు తీసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కమీషనర్ బిర్రు శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలి

భూపాలపల్లి, ఎప్రిల్10, ప్రభాతవార్త



ప్రారిశ్రామిక ప్రాంతమైన భూపాలపల్లిలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ గడిపే చక్రపాణి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్‌లో విమానాశ్రయం ఏర్పాటు కోసం ప్రతిపాదనలు చేసి నిధులను కేటాయించినప్పటికి ప్రజల కోరిక నెరవేరే పరిస్థితి లేదని అన్నారు. సెంట్రల్ గవర్నమెంట్ నిధులను కేటాయించినా వరంగల్ రైతులు సహకరించటం లేదని, వారి జీవనోపాధి పోతుందని ఆందోళన చెందుతున్నారని అన్నారు. భూపాలపల్లి జిల్లాలో ఎక్కువగా అటవీ భూములు ఉన్నాయని, ఖర్చు సైతం తక్కువ అవుతుందని అభిప్రాయపడ్డారు. కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు, సింగరేణి గనులు, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం, లక్నవరం సరస్సు, కోటగుళ్లు, పాండవులగుట్ట, సమ్మక్క సారలమ్మ జాతర, కాళేశ్వరం ప్రాజెక్టు, కాళేశ్వరం దేవాలయం వంటి అనేక పర్యాటక ప్రదేశాలు కలిగిన భూపాలపల్లి ప్రాంతం విమానాశ్రయంకు ఎంతో అనువుగా ఉంటుందని అన్నారు. విమనాశ్రం ఏర్పాటు వలన ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు వస్తాయని, పాలక ప్రభుత్వాలు పరిశీలన చేసి ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో లైజన్ ఆఫీసర్ చంద్రశేఖర్, వ్యవస్థాపక అధ్యక్షులు ఎంవి రావు, ప్రధాన కార్యదర్శి మండల శ్రీనివాస్, నాయకులు కొచ్చేర్ల రవికుమార్, ఓరం లక్ష్మణ్, రాయమల్లు, భానుప్రసాద్, కుమ్మరి శ్రీనివాస్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్స్‌మెన్‌ల సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి, ఎప్రిల్10, ప్రభాతవార్త

కేటికే ఓపెన్‌కాస్టులో ట్రేడ్స్‌మెన్‌లను నియమించాలని, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్‌ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02లో గని మేనేజర్ క్రిష్ణప్రసాద్‌కు నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాలం చెల్లిన యంత్రాలను తొలగించాలని, ఇటీవల రిటైర్డ్ అయిన టెక్నిషియన్‌ల స్థానంలో కౌన్సిలింగ్ నిర్వహించి కొత్త వారిని నియమించాలన్నారు. ట్రేడ్స్‌మెన్‌ల పట్ల అధికారులు అగౌరవంగా, అవమానకరంగా వ్యవహరించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్స్‌మెన్‌లతో పాటు ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ మధుకర్‌రెడ్డి, నాయకులు పి రాజేందర్, ఏబూసి ఆగయ్య, ఆర్ సమ్మిరెడ్డి, పి కృష్ణ, కే రాజయ్య, మండల శ్రీనివాస్, మండ సంపత్, ఏఐటియుసి నాయకులు చేరాలు, సికిందర్‌సింగ్, ఎన్ రవీందర్, ఈ మల్లేష్, బీఎంఎస్ నాయకులు సుజేందర్, రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.



## పట్టణంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

భూపాలపల్లి, ఎప్రిల్10, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 18,19,30వార్డులలో గురువారం కాంగ్రేస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఇస్లావతన దేవన్ ఆద్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు హాజరై బాపూజీ, బిఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాల వేసి రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేసి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన కల్పించటం కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద బలహీన వర్గాల ఆకాంక్షలు నేరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కన్నా బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం మాత్రమే కాదని, అంబేద్కర్ , గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ల ఆలోచనలతో కూడిన పవిత్ర గ్రంథమని అన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగం విశిష్టతను వివరించాలని నాయకులను కోరారు. నాయకులు కురిమిళ్ల శ్రీనివాస్, దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, ఆకుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు పెంచాలి

భూపాలపల్లి, ఎప్రిల్10, ప్రభాతవార్త

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు పెంచాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం (సీఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గురువారం సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచీ కమిటీని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మధు, ఉపాధ్యక్షులు కంపేటి రాజయ్య అధ్యక్షతన ఎన్నుకోవటం జరిగింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంట్రాక్ట్ కార్మికులకు తీరని అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి సర్కార్ ఎన్నికల ప్రచారంలో అనేక హామీలను ఇచ్చి నేటి వరకు అమలు చేయటం లేదని ఆరోపించారు. కాగా బ్రాంచీ కమిటీ అధ్యక్షులుగా మడికొండ స్వామి, కార్యదర్శిగా మడికొండ సుధాకర్‌లను ఎన్నుకున్నారు.





## ఉద్యోగ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

### మాజీ ఎంపీటీసీ దెబ్బేట అనిల్ కుమార్

చిట్యాల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోనీ వివిధ కంపెనీలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల కోసం ఈనెల 26 న నిర్వహించబోయే ఉద్యోగ జాబ్ మేళాను నిరుద్యోగ యువతి యువకులకు సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల మాజీ ఎంపీటీసీ 2 దెబ్బేట అనిల్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో వివిధ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి జాబు మేళ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పదవ తరగతి, ఆపై విద్యారహతలు కలిగిన నిరుద్యోగులు ఈనెల 15 లోపు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. నిరుద్యోగుల అర్హతలను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. పుష్ప గ్రాండ్ మైసమ్మ దేవాలయం దగ్గర జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీటీసీ అనిల్ తెలిపారు.

## విద్యుత్తు వినియోగదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### ఫోరం చైర్ పర్సన్ ఎన్ వి వేణుగోపాల చారి

చిట్యాల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:



విద్యుత్తు వినియోగదారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ టీఎస్ టి జి ఎన్ పి డి సి ఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ ఎన్ వి వేణుగోపాల చారి ఉన్నారు. మండల కేంద్రంలో ని రైతు వేదికలో విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సి జి ఆర్ ఎఫ్) ను గురువారం ఏర్పాటు చేశారు. ఈ లోకల్ కోర్టులో ప్రధానంగా లూస్ లైన్ లు మిడిల్ పోల్స్, అగ్రికల్చర్ సర్వీసులకు సంబంధించిన 14 ఫిర్యాదులను రాతపూర్వకంగా స్వీకరించినట్లు తెలిపారు. అందులో రెండు ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరించినట్లు ఎన్ వి వేణుగోపాల చారి తెలిపారు. చింతకుంట రామయ్య పల్లి మాజీ సర్పంచ్ మధు వంశీకృష్ణ గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను ఫిర్యాదు ద్వారా తెలియజేసినట్లు చెప్పారు. సమావేశంలో ఫోరం ఫైనాన్స్ ఆర్ చరణ్ దాస్, ఫోరం ఇండిపెండెంట్ అభ్యర్థి ఎం రామారావు, టెక్నికల్ అభ్యర్థి కే రమేష్, ఎస్ ఈ మల్చూర్, ఏవో రాజ్ కుమార్, డి ఈ పాపిరెడ్డి, ఈ డి ఈ సందీప్ పాటిల్, ఏ ఈ లు చంద్రశేఖర్, మణిదీప్, సంజయ్, సబ్ ఇంజనీర్లు సుమంత్, వెంకటేష్, శ్రీనివాస్, విద్యుత్ సిబ్బంది, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

## రెస్క్యూ బృందంను అభినందించిన అధికారులు

భూపాలపల్లి, ఎప్రిల్10, ప్రభాతవార్త



కేటిపిపిలో ధైర్య సాహసాలతో ఈనెల 7న మంటలను ఆర్పిన సింగరేణి రెస్క్యూ బృందం సభ్యులను కేటిపిపి అధికారులు గురువారం అభినందించారు. కేటిపిపిలో అకస్మాత్తుగా వచ్చిన మంటలను ఫైర్ బ్రిగేట్ ట్యాంకర్ల సహాయంతో చాకచక్యంగా సేఫ్టీ మెజర్స్‌తో మంటలను ఆర్పటం జరిగింది. ఈ సందర్భంగా కేటిపిపి సీఈ ప్రకాష్ విజ్ఞప్తి మేరకు సింగరేణి జీఎం రెస్క్యూ బృందంను పంపారు. మంటలను సాహసోపేతంగా పనిచేసి ఆర్పిన రెస్క్యూ బృందంను కేటిపిపి సీఈ ప్రకాష్‌తో పాటు సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ఎస్ఓటుజీఎం కవీంద్రలు అభినందించారు.

మహబూబాబాద్ వార్త

# రాజ్యాంగాన్ని మార్చేదిశగా బిజెపి కుట్ర

**-ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్**

కురవి,ఏప్రిల్10,(ప్రభాతవార్త): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేదిశగా కుట్రపన్నుతుందని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. జై బాపు, జైభీం, జైసంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని మొద్దుగులగూడెం గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగాన్ని అవహేళన చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు



పరిరక్షించాలని ప్రతిజ్ఞ చేయించారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిందని అట్టి రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశవ్యాప్తంగా రాజ్యాంగ విలువలపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అర్హుల ఎంపికలో అక్రమాలకు పాల్పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం, నియోజకవర్గ కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి, బాదావత్ రామునాయక్, రజినికాంత్, మోహన్‌రావు, బాలగాని శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు రాజేందర్‌కుమార్, కోడి రాములు, పుల్లయ్య, అనిల్, శ్రీధర్, శ్రీనివాస్, వీరభద్రం, ఉపేందర్, వీరన్న, వేణు, అశోక్, బాబు, మల్లయ్య, వీరేందర్, వెంకటేష్, మురళి, జంపన్న, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం భోజనం చేసిన కలెక్టర్

మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్10,(ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకం పంపిణీ గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మండలంలోని జర్పుల తండా పరిధి చింతల తండాలో పరిశీలించారు. సన్నబియ్యం పంపిణీ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తండాలోని సన్నబియ్యం పంపినీ లబ్ధిదారుడైన బానోత్ గోవింద్ ఇంట్లో జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో, జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్‌కుమార్, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, గోవింద్ కుటుంబ సభ్యులతో కలసి సన్నబియ్యం భోజనం చేశారు.

## సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త

**-బయ్యారం ఎస్సై తిరుపతి**

బయ్యారం,ఏప్రిల్10,(ప్రభాతవార్త):



నేటి ఆధునిక యుగంలో టెక్నాలజి సహాయంతో అనేక మంచి కార్యక్రమాలు, మోసాలు జరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలని బయ్యారం ఎస్సై తిరుపతి అన్నారు. గురువారం బయ్యారం ఎస్సై తిరుపతి ఆదేశానుసారం సైబర్ మోసాల పట్ల విస్తృతస్థాయి అవగాహన కార్యన్రమాలు నిర్వహిస్తూ ఆన్‌లైన్ బెట్టింగ్, హనిట్రాప్, ఒటిపి ఫ్రాడ్స్, ఆన్‌లైన్ గేమ్స్ పట్ల అవగాహన కల్పించారు. సైబర్ ఉచ్చులో పడితే వెంటనే 1930హెల్ప్‌లైన్ నెంబర్‌కు సమాచారం అందిస్తే మీ బ్యాంకు ఖాతాను హోల్డ్‌లో పెట్టి తిరిగి సొమ్మును రికవరి చేయడం జరుగుతుందన్నారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలను చైతన్యపరుచడానికి సైబర్ అవేర్‌నెస్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ పాపారావు, కానిస్టేబుల్స్ సారంగపాణి, కనక, సుబ్రహ్మణ్యం, రాజేశ్వరి, సుభద్ర, శ్రీలత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## హోమియో వైద్యంతో దీర్ఘకాలిక వ్యాదులు నయం

మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్10,(ప్రభాతవార్త):




హోమియో వైద్యంతో దీర్ఘకాలిక వ్యాదులు నయమవుతాయని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. హోమియోపతి దినోత్సవాన్ని పురస్కరించుకొని హోమియోపతి వైద్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల వింతపోకడలతో సమాజాన్ని నాశనం చేస్తున్నారని, తద్వారా విచిత్రమైన వ్యాదులు సంభవిస్తున్నాయన్నారు. ఈ క్రమంలో హోమియోపతి వైద్యం కీలకంగా మారిందన్నారు. డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ హోమియోపతి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 16వరకు రాష్ట్రవ్యాప్తంగా వారోత్సవాలు జరుపుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హోమియోపతి వైద్య ప్రధాత డాక్టర్ సామ్యూల్ హనుమాన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వడదెబ్బ తగులకుండా హోమియోపతి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ, నిర్వాహకులు, స్థానికులు పాల్గొన్నారు.

## పంటనష్టాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారులు

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఏప్రిల్10,(ప్రభాతవార్త):



ఇటీవల కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను గురువారం డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస్ మండలంలోని వేంనూరు గ్రామంలో పరిశీలించారు. గ్రామంలో హార్వెస్టర్‌తో వరి పంటకోతలు జరుగుతున్న తీరు గమనించి హార్వెస్టర్ యజమానులు వరి పంటలను కోసేటప్పుడు 18నుండి 20ఆర్‌పిఎం ఉండే విధంగా బ్లోయర్‌తో తాలు రాకుండా కోయాలని సూచించారు. రైతులు గింజ గట్టిపడిన తర్వాత వరిపంట కోస్తే తాలురాకుండా ఉండి రైతుకు లాభం జరుగుతుందన్నారు. అనంతరం స్థానిక ఇందిరానగర్ గ్రామంలో పర్యటించి గాలిదుమారానికి నష్టపోయిన పంటను పరిశీలించారు. ఈ పరిశీలనలో వారి వెంట మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయకుండా కాలక్షేపం చేస్తున్న కాంగ్రెస్

**-బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య**

కురవి,ఏప్రిల్10,(ప్రభాతవార్త): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకుండా కాలక్షేపం చేస్తుందని బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య మండిపడ్డారు. గురువారం రామోజు నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త కృషిచేయాలన్నారు. ప్రతి బుతూస్థాయిలో జెండా ఎగురవేయాలన్నారు. ఎమ్మెల్యే రామచంద్రునాయక్ నియోజవర్గ అభివృద్ధిని పట్టించుకోకుండా పార్టీ కార్యక్రమాలకే పరిమితమయ్యారన్నారు. రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో బిజెపిని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు. కొణతం పెంటయ్య, బుక్క శంకర్రావు, వెంకటేష్, సాయికుమార్, ప్రభాకర్, వెంకన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## తక్షణమే బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలి

**-సిపిఎం రాష్ట్ర నాయకులు జి.నాగయ్య**

మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్10,(ప్రభాతవార్త):




కేంద్ర బిజెపి ప్రభుత్వం విభజన హామీలో భాగంగా బయ్యారంలో ఉక్కుఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని సిపిఎం రాష్ట్ర నాయకులు జి.నాగయ్య డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో పాపారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్దేశ్యపూర్వకంగానే బయ్యారంలో ఉక్కుఫ్యాక్టరీని ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేయుటకు కుట్రలు పన్నుతుందన్నారు. జిల్లాలోని యువతకు ఉపాధి లభించే ఉక్కుఫ్యాక్టరీని ఏర్పాటు చేయడంలో కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని దీనికి వ్యతిరేకంగా సిపిఎం పార్టీ రాబోయే కాలంలో పెద్దఎత్తున పోరాటాలకు సన్నదం అవుతుందన్నారు. పేదప్రజలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే మోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామిలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామిలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, గునిగంటి రాజన్న, ఆకుల రాజు, అలువాల వీరయ్య, మండ రాజన్న, సమ్మెట రాజమౌళి, బానోత్ సీతారాం, దుడ్డెల రామ్మూర్తి, సత్యవతి, ప్రమీల, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్10,(ప్రభాతవార్త): ఈ నెల 27న వరంగల్‌లోని ఎల్కతుర్తిలో జరుగనున్న బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర పరిశీలకులు, మాజీమంత్రి సత్యవతిరాథోడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంబందిత పోస్టర్‌ను ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌లతో కలసి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గులాబి దండు కట్టి కదం తొక్కి ఉద్యమాల గడ్డ ఓరుగల్లు దద్దరిల్లేలా కదలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత : సీఐ గణేష్

తొర్రూరు,ఏప్రిల్ 10,ప్రభాతవార్త

ప్రస్తుతం మానవ సమాజం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో మాదకద్రవాల వినియోగం ఒకటి యువతను నశింపజేస్తున్న ఈ విషపు వలయం ను చేదించాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరుపై ఉందని స్థానిక సీఐ గణేష్ తెలిపారు.గురువారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బోలగాని రాములు అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా సీఐ గణేష్,ఎస్సై ఉపేందర్‌లు హాజరయ్యారు.ఈ సందర్భ:గా సిఐ గణేష్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిని మానసికంగా, శారీరకంగా నాశనం చేస్తుంది.ఇది ఒక వ్యక్తి వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా,కుటుంబాన్ని ,సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తుంది.యువత,ముఖ్యంగా విద్యార్థులు,దీని పట్ల అప్రమత్తంగా ఉండాలి



కుటుంబ సభ్యులు పిల్లలపై నిరంతరం దృష్టి పెట్టాలి అని సూచించారు.మాదకద్రవ్యాల నియంత్రణకు కేవలం పోలీసు శాఖ మాత్రమే కాదు,ప్రతి కుటుంబ,ప్రతి పౌరుడు కూడా బాధ్యత వహించాలి.స్కూళ్లు,కళాశాలలు నియమితంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థుల్లో జ్ఞానం,జాగ్రత్త పెంచాలి. అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఇప్పటికే మాదకద్రవ్యాలకు బానిసైన వారు సమాజానికి తిరిగి వచ్చేందుకు పునరావాస కేంద్రాలు,కౌన్సిలింగ్ సేవలు అవసరం మానసిక ఆరోగ్యం కోసం వైద్యులు,సామాజిక కార్యకర్తలు కలిసి పనిచేయాలి. సమాజంలో చైతన్యాన్ని కలిగించేందుకు ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మాదకద్రవ్యాల నియంత్రణ గోడప్రతులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాంటీ డ్రగ్స్ సమన్వయకర్త డాక్టర్ పార్వతి,అధ్యాపకులు శాంతి కుమార్,రవీందర రెడ్డి, వాల్యానాయక్, సునీల్,అంజుమ్ ఆరా, కృష్ణవేణి, శ్రీనివాస్, విజయ్, రాధిక,రజిత తో పాటు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## రామచంద్రునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

చిన్నగూడూరు,ఏప్రిల్10,ప్రభాతవార్త



డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్‌కు మంత్రిపదవి ఇవ్వాలని కాంగ్రెస్ యువనాయకులు రావుల ప్రమోద్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో డోర్నకల్ నియోజకవర్గంలో గిరిజనులు ఎక్కువగా ఉన్నారని అత్యంత వెనుకబడిన ప్రాంతమని గిరిజనుల అభివృద్ధి కోసం కృషిచేస్తున్న రామచంద్రు నాయక్‌కు మంత్రి పదవి ఇస్తే ఈ ప్రాంతం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా పేద, బడుగు బలహీన వర్గాలకు వైద్యవృత్తిలో అనేక సేవా కార్యక్రమాలు చేశారని అలాంటి వ్యక్తికి మంత్రి పదవి వస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయవచ్చని తెలిపారు.

## పెంచిన పెట్రోల్,డీజిల్,వంటగ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 10



కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం వంట గ్యాస్ పై 50 రూపాయలు పెంచి మధ్యతరగతి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తుందని సిపిఎం మండల పార్టీ కమిటీ సభ్యులు జల్లె జయరాజ్ విమర్శించారు మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ అంబేద్కర్ సెంటర్లో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కావటి నరసయ్య అధ్యక్షతన నిర్వహించిన రాస్తారోకో కు జయరాజ్ హాజరై మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినందున వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించి ఇవ్వాల్సింది పోయి 50 రూపాయలు పెంచడం దారుణమని పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో నిత్యవసర సరుకులు వస్తువులపై ధరలపై ప్రభావం పడుతుందని కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ పేద ప్రజల పై భారం మోపుతుందని పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను ఉపసంహరించుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ సభ్యులు ఎస్కే అమీర్, సుంకరి జంగయ్య, మల్లెపాక యాకయ్య, ఆరెపు రాజు, కందుల యాకయ్య, ఉమా, పార్వతి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు

## కూలీలకు అందని ఉపాధి హామి డబ్బులు

**-కార్మిక సంఘం జిల్లాధ్యక్షుడు స్వామి**

చెన్నారావుపేట, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



రోజు వారీ కూలీలకు ఉపాధి హామీ డబ్బులు అందడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నమిల్ల స్వామి అన్నారు. ఈ మేరకు మండలంలోని పాపయ్యపేట గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామి పనుల వద్దకు వెళ్లి కూలీలతో వారి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామి కూలీలకు గత రెండు నెలల నుండి కూలీ డబ్బులు రావడం లేదని చట్టం ప్రకారం వారం రోజులకు ఒకసారి డబ్బులు రావాలి చట్టం విరుద్ధంగా పనులు చేయిస్తున్నారని మండిపడ్డారు. కూలీలు పనిచేసే ప్రాంతాల్లో సరైన సౌకర్యాలు వాటర్, టెంటు, మెడికల్ కిట్లు లాంటి సౌకర్యాలు లేక కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మండలంలో జరుగుతున్న ఉపాధిహామి పనులను అక్కడ సౌకర్యాలు ఉన్నాయా లేవా అనేది అధికారులు పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు. ఏరియా కమిటీ సభ్యులు జనార్ధన్‌రెడ్డి, యాదమ్మ, విజయ, బాబు, స్వరూప, విజయ, యాకాంబం, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళా పనులను పరిశీలించిన ఎంఎల్ఏ

భూపాలపల్లి, ఎప్రిల్10, ప్రభాతవార్త



ఈనెల 26న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ కన్వేషన్ హాల్‌లో జరిగే మెగా జాబ్‌మేళా నిర్వహణకు సంబందించిన పనులను గురువారం ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు పరిశీలించారు. జాబ్‌మేళాకు నియోజక వర్గంలోని పలు మండలాలకు చెందిన సుమారు 10 వేల మంది నిరుద్యోగులు హాజరు అయ్యే అవకాశం ఉందని, హాజరయ్యే అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. టాస్క్ ప్రతినిధులను సమన్వయం చేసుకొని స్టాల్స్, రిజిస్ట్రేషన్ సెంటర్‌లను ఏర్పాటు చేయాలని, ఇందు కోసం వాలంటీర్‌లను నియమించాలన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే నిరుద్యోగులకు రవాణా సదూపాయం, త్రాగునీరు, మజ్జీగ పాకెట్లు, బోజన వసతి కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అటవీ గ్రామాలలో చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 10, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ఆయుర్వేయించిన భారత రాష్ట్ర సమితి 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో వరంగల్ వేదికగా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభలో పాల్గొనాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె పల్లె నుండి ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొనాలని మన సభలోని జన ప్రభంజనం చూసి కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు వనకాలని కాబట్టి ప్రతి కార్యకర్త సమయానికి పెద్ద ఎత్తున సభ స్థానానికి చేరుకునేలా ఉండాలని కార్యకర్తలు అధిక సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం చలో వరంగల్ పోస్టర్ను ఆవిష్కరించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, జంగేడు పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, రాజిరెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## భారతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నెక్కొండ, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో భారతి మండల సమాఖ్య అధ్యక్షురాలు మార్త లావణ్య ఆధ్వర్యంలో మహిళా శక్తిలో భాగంగా మహిళా సంఘాలకు వీఎన్ఆర్ (వడ్డీ లేని రుణాలు) ఇచ్చినందుకు గాను కృతజ్ఞతతో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి మాట్లాడుతూ నెక్కొండ మండలంలోని మహిళలు, ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వాలంభన సాధించాలని, తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తోందని వాటిని ఉపయోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఈఎం బూరుగు శ్రీనివాస్, సీసీ రవీందర్, మహిళా సంఘాల ప్రతినిధులు రాపాక యమున, శ్రీదేవి, రాధిక, స్రవంతి, కొత్తకొండ సరళ, రామారపు శిరీష, వినోద, విజయ, మాధవి, ఝాన్సీ, రావుల మంజుల, దివ్య, పలుసం ప్రసన్న, గడ్డం విజయ, వీవోఏలు మూసిన అరుణ, పెండ్యాల శ్రీలేఖ, ఈదునూరి వెంకటరమణ, కొంకాల సతీష్, ఏకాబరం స్వామి, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి

ఇనుగుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 10

కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది నెల్లికుదురు ఎస్ఐ రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిన్న ముప్పారం గ్రామానికి చెందిన ఓబిలిశెట్టి కిషోర్ వయసు 40 కిరాణా దుకాణం నడుపుకుంటూ జీవనం కొనసాగించేవాడని బుధవారం ఉదయం 8 గంటలకు ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయి సాయంత్రం వరకు ఇంటికి రాకుండా ఉండడంతో ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అయ్యిందని రాత్రి 11 గంటలకు కట్ల ఐలయ్య వ్యవసాయ భావి వద్ద తన బండి కనిపించగా అక్కడికి వెళ్లి చూడగా బావిలో కిషోర్ చనిపోయి ఉన్నాడని కుటుంబ కలహాలతో నా లేక ఏ కారణములతొనైనా చనిపోయి ఉంటాడా అని మృతుడి తండ్రి నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు



## బిజెపి ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేయాలి

గూడూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి బిజెపి శ్రేణులు గ్రామగ్రామాన ప్రచారం చేపట్టాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు కోరారు. గూడూరులో గురువారం జరిగిన బిజెపి మండలశాఖ సమావేశంలో ఆయన పాల్గొని



మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు పేర్లు మార్చి రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలో వేసుకుంటున్నదని విమర్శించారు. ఉచిత బియ్యం పంపిణీలో కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి 5 కిలోలు ఇస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక కిలో మాత్రమే ఇస్తూ తామే ఉచితంగా ఇస్తున్నట్లు చేసుకుంటున్న ప్రచారం విడ్డూరంగా ఉందన్నారు. ప్రధానమంత్రి ఆవాసయోజన పథకాన్ని ఇందిరమ్మ ఇల్లు పేరుతో అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి పరిస్థితిలో రాష్ట్రంలో అమలవుతున్నటువంటి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి బిజెపి శ్రేణులు ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలకు కూడా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లుతో పాటు మాజీ ఎంపిపి చెల్పూరు వెంకన్న, చెల్పూరు శ్రీశైలం, మేరెడ్డి సరేందర్, మల్లేష్, మల్లయ్య, నాగరాజులతో పాటు బూత్ కమిటీల అధ్యక్షులు, క్రియాశీల సభ్యులు పాల్గొన్నారు.

## పోషకాహార ప్రాధాన్యత గుర్తించాలి

గూడూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

గ్రామాలలో గర్భిణీలు, బాలింతలు పోషకాహార ప్రాధాన్యతను గుర్తించి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని గూడూరు సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ కోరారు. మండలంలోని సీతానాగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన పోషణ పక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని



మాట్లాడారు. ఈనెల 8 నుండి 22 వరకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్షం నిర్వహించడం జరుగుతున్నదని, ఈ సందర్భంగా ఆయా అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలకు పోషకాహార ఆవశ్యకత గురించి అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. పిల్లల ఎదుగుదల గురించి, తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించడం జరుగుతున్నదన్నారు. పిల్లల జనం తర్వాత మొదటి వెయ్యి రోజులు పాటించాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్యామల, హెచ్ఎం దేవేందర్, ఎఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## గాలిదుమారాని లేచిన రేకులు

గూడూరు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

రెండు రోజుల పాటు వర్షంతో పాటు వీచిన గాలిదుమారానికి మండలంలోని పలు గ్రామాల్లో ఇళ్ల పైకప్పులుగా ఉన్న రేకులు లేచిపోయిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. మండలంలోని అప్పరాజుపల్లి గ్రామానికి చెందిన మాదవపెద్ది ఇంద్రారెడ్డికి చెందిన నివాసగృహ ప్రాంగణంలోని ఒక ఇంటి పైకప్పుగా ఉన్న ఇనుప రేకులు కూడా గాలి ధాటికి లేచి పక్కన పడిపోయాయి.



## పంటల నష్టానికి పరిహారం చెల్లించాలి

కేసముద్రం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ఇటీవల కురిసిన వడగళ్ల వానకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించాలని బిఆర్ఎస్ నాయకులు



కందునూరి మహేష్, భూక్య లింగ్యాలు డిమాండ్ చేసారు. ఈమేరకు రంగాపురం గ్రామంలో పలువురు రైతులకు చెందిన దెబ్బతిన్న పంటలను గురువారం వారు పరిశీలించారు. వడగళ్ల వానల వల్ల కోతకు సిద్ధమైన వరి పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని, తమకు జరిగిన నష్టానికి కన్నీటి పర్యంతమవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రేసు ఉదయ్, సాబయ్య, వీరన్న, శ్రీను, బావుసింగ్, చిన్న పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి కూలర్ అందజేత

కేసముద్రం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

అంగన్వాడీ కేంద్రానికి వెళుతున్న చిన్నారులకు వేసవి వేడి నుండి రక్షణ కల్పించేందుకు వారి తల్లిదండ్రులందరు కలిసి కూలర్ అందజేసిన సంఘటన కేసముద్రం శివారు పాతబజారులో జరిగింది. అక్కడి



అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషణ్ పక్ష కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా తల్లిదండ్రులు రూ.5వేల విలువగల కూలర్‌ను అందజేసారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో పోషకాహార ప్రాధాన్యత గురించి వివరించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ విజయ, అంగన్వాడీ టీచర్ రాజమణి, విఓఎ అనసూర్య, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వేసవిలో విద్యార్థులు బావుల్లోకి ఈతకు వెళ్లవద్దు

దుగ్గొండి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

వేసవి కాలంలో విద్యార్థులు బావుల్లోకి ఈతకు వెళ్లవద్దని స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో చెరువుల్లోకి ఈతలకు వెళ్లి తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టవద్దన్నారు. వేసవిలో తల్లిదండ్రులకు పనిలో చేదోడు వాదోడుగా ఉండి పనులు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతో నైపుణ్యం కలిగి ఉంటారన్నారు. కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. మన జీవితం మన జీవితం మన జీవితంలోనే ఉందన్నారు. ప్రభుత్వ ఆస్తులన్ని కూడా మనవే అని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. విద్యార్థులు ఎలాంటి మద్దు పదార్థాలకు లోనుకావద్దన్నారు. సిగరెట్, గుట్కా, బీడీ లాంటి వాటికి లోనుకావద్దన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, ఉపాధ్యాయ బృందం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

నల్లబెల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం ప్రజాపాలనలో నల్లబెల్లి మండలం మేడపల్లి వాస్తవ్యులు వైనాల సారయ్యకి సీఎం సహాయనిధి



రూ.27500 చెక్కును వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుపూరి జ్యోతి, మేడపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగర వెంకన్నలు అందించారు. ఈ కార్యక్రమంలో మేడపల్లి పంచాయతీ కార్యదర్శి అనిల్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాలోతు మోహన్, ఆసరవెల్లి పార్టీ అధ్యక్షులు జలగం రాజు, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు మంద చింటూ, యూత్ కమిటీ అధ్యక్షులు గండె శివ, గ్రామ కార్యదర్శి ఆవుల ఐలయ్య, వజ్జ కొమురయ్య, నడిగొట్టు కొమురయ్య, బుచ్చిరు, ఎండి. హుస్సేన్‌లు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవలు అందించిన వారిని ఎప్పుడు మరిచిపోరు

దుగ్గొండి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించిన వారిని ఎప్పటికి మదిలో ఉంచుకుంటారని మాజీ సర్పంచ్ పాతరాశి నాగేందర్ ద్యాగం శివాజీ అన్నారు. మండలంలోని మర్రిపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ ఆయా కొసివోజ్జుల రాజేశ్వరి ఇటీవల పదవి విరమణ పొందారు. శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం అంగన్వాడి కేంద్రానికి ద్యాగం శివాజీ ఫ్యాన్‌ను అందజేశారు. ప్రజలకు సేవలు చేసిన వారిని అనునిత్యం మనుసులో ఉంచుకుంటారన్నారు. పదవి విరమణ అనేది సహజమన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ పద్మ, సీపీ వేల్పుల సుజాత, వీవో అధ్యక్షురాలు పొన్నాల సువర్ణ, ప్రధాన కార్యదర్శి ఇనుముల సరిత, మహిళలు, ద్యాగం లక్ష్మిబాయి, పొన్నాల రాజేశ్వరి, పులి విజయ, భాగ్య, బోయిన ఐలమ్మ, మంజుల, కూకట్ల కోమల, కడారి కర్ణా, బాషబోయిన సంజీవ, అంబిరి రాజన్న, లింగన్న, కొరై రవి, గాదె చిన్నరాజయ్య, కుక్కముడి రాజలు, పొన్నాల మైపాల్, బోయిని రంజిత్, కుక్కముడి చిరంజీవి, రాజేందర్ పాల్గొన్నారు.



## అంబేద్కర్ కాలనీవాసులకు మౌలిక వసతులు కల్పించాలి

నల్లబెల్లి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ కాలనీవాసులకు మంచినీటి సౌకర్యం, రోడ్లు, కరెంటు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, మౌళిక వసతులు కల్పించి డిప్యూటీ తహసీల్దార్ రాజేష్‌ఖన్నాకి వినతిపత్రం ద్వారా కలెక్టర్‌కు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో గుడిసె వాసులకు మంచినీరు, రోడ్లు, విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని, బడుగు, బలహీన వర్గాలు వేసుకున్న గుడిసెవాసులకు ఇంటి నెంబర్ ఇవ్వాలని, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను ఆదుకోవాలని, గత 19 రోజులుగా నర్సంపేట పట్టణంలోని పాత తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో రిలే నిరాహార దీక్షలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మాజీ మండల కమిటీ అధ్యక్షులు పరికి కోర్నెల్, పీహెచ్‌పిఎస్ మండల కమిటీ అధ్యక్షులు పులి రమేష్, గుండెబోయిన మల్లికార్జున్, లావుడియా మొగిళి, ప్రణ్, రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకునికి ఆంధ్రా ముఖ్యమంత్రి ఆర్థికసాయం

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్10,ప్రభాతవార్త:



మహబూబాబాద్ టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు ఆధ్వర్యంలో గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఆ రాష్ట్ర సెక్రెటేరియట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు బొమ్మ వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యానికి గురికాగా మెరుగైన చికిత్స కోసం రూ.5లక్షలు మంజూరు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట టిఎన్‌టియుసి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, టిడిపి పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి ప్రేమ్‌చంద్‌వ్యాస్, మాజీ రాష్ట్ర కార్యదర్శి సుతార వెంకటనారాయణ, నాయకులు హరి తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

కాటారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



కాటారం మండలం గారెపల్లి గ్రామంలో రంగు లక్షీ ్మనారాయణ మరియు కాటారంలో బొల్ల ఉప్పలయ్య లు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అదేవిధంగా గుమ్మళ్లపల్లి గ్రామంలో చల్ల రాజు భాయ్ ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పరామర్శించారు. బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్‌జోడు శ్రీనివాస్,పంతకాని సదువలి,కొండగొర్ల వెంకటస్వామి,గాలి సదువలి,శ్రీలక్మి చౌదరి, జక్కు శ్రవణ్,వంగల రాజేంద్రచారి,చీమల వంశీ, తైనేని సతీష్,గుండ్లపల్లి అశోక్,గంట శ్రవణ్,జాడి శ్రీశైలం,జగిరి మహేష్,పసుల శంకర్,గంట సమ్మయ్య,పాగే రజాకార్,అనుమల రమేష్,పోడేటి లింగయ్య,కొండా తిరుపతి,సంతోష్, గుమ్మళ్లపల్లి లో రాజేంద్రప్రసాద్,మహేష్, వావిల్ల సుమన్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం, జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని తహసీల్దార్ కార్యాలయ పరిధిలో నిర్మిస్తోన్న మోడల్ హౌస్ పనులు, అలాగే స్థానిక మండలంలోని తానేదార్ పల్లి గ్రామ పంచాయతీలో జరుగుతోన్న ఇందిరమ్మ ఇళ్ల బేస్మెంట్ నిర్మాణం పూర్తైన పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయా లబ్ధిదారులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా నిరుపేదల సొంతింటి కలను నేరవేరుస్తోందని పేర్కొన్నారు. మోడల్ హౌస్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన ఈ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అలాగే బేస్మెంట్ కట్టడం పూర్తైన వాటికి సంబంధించి ఇంటి బేస్మెంట్ చిత్రాలను తీసి యాప్‌లో నమోదు చేయాలని, తదుపరి నిర్మాణానికి రూ.లక్ష మంజూరు చేయాలని తెలిపారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట గృహ నిర్మాణ పీడీ మాతృనాయక్, ఎంపిడిఓ విజయ శ్రీ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### దరఖాస్తుల వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేసి

# దరఖాస్తుదారునికి రశీదు ఇవ్వాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

కాటారం, ఏప్రిల్ 10, ప్రభాతవార్త



రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు వివరాలు తప్పనిసరిగా రిజిస్టర్ లో నమోదు చేసి, దరఖాస్తుదారునికిరశీదు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం కాటారం ఎంపిడిఓ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 14వ తేది వరకు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులు స్వీకరణకు గడువు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి ఆన్లైన్, ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు తీసుకోవడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ను పరిశీలించారు. పథక యూనిట్లు వివరాల ఫ్లెక్సీ ఏర్పాటుతో హెల్ప్ డెస్క్ ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని ఎంపిడిఓను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయం, అన్ని ఎంపిడిఓ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లలో నేరుగా దరఖాస్తులు కూడా ఇవ్వొచ్చని తెలిపారు. దరఖాస్తులు ఉచితంగా ఇవ్వబడతాయని తెలిపారు. దరఖాస్తుదారులు ఆధార్, రేషన్ కార్డ్ లేదా ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రంతో కలిపి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును రిజిస్టర్ లో నమోదు చేసి తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని ఆదేశించారు. ఆన్లైన్ చేసిన దరఖాస్తు దారుని నుండి దరఖాస్తు తీసుకుని భద్రపరచాలని సూచించారు. దరఖాస్తులు జాగ్రత్తగా భద్రపరచాలని ఏ ఒక్కటి మిస్ కావొద్దని తెలిపారు. ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్క సామాజిక వర్గానికి విడివిడిగా రిజిస్టర్ లోవివరాలు నమోదుచేసి దరఖాస్తుదారులకు రశీదు ఇవ్వాలని స్పష్టం చేశారు. రాజీవ్ యువ వికాసం పథకంలో 50 వేల నుంచి 4 లక్షల రూపాయలు వరకు సబ్సిడీ యూనిట్లు ఏర్పాటుకు అవకాశం ఉందని తెలిపారు. ఈ నెల 14వ తేదీ వరకు మాత్రమే దరఖాస్తు చేసేందుకు అవకాశం ఉన్నందున విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. వ్యవసాయేతర యూనిట్లకు 21 నుంచి 55 సంవత్సరాలు, వ్యవసాయ యూనిట్లకు 21 నుండి 60సంవత్సరాల వయసున్న వారు అర్హులని తెలిపారు. ఎంపిడిఓ కార్యాలయంలో సిబ్బంది కొరత ఉన్నట్లు గమనించిన జిల్లా కలెక్టర్ సిబ్బంది ఖాళీల వివరాలు అందచేయాలని ఎంపిడివోను ఆదేశించారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎంపిడిఓ బాబు, డిటి రామ్మోహన్ పాల్గొన్నారు.

## జాబ్ మేళా విజయవంతం చేయుటకు సమన్వయంతో పనిచేయండి

### జాబ్ మేళా ఏర్పాట్లను బల్దియా కమిషనర్ తో కలిసి క్షేత్ర స్థాయి లో పరిశీలన

### అధికారులు వాలంటీర్స్ తో ఏర్పాట్ల పై దిశా నిర్దేశం

### వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త :



నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని లక్ష ్యంతో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రి శ్రీమతి కొండ సురేఖ ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించ తలపెట్టిన జాబ్ మేళా విజయవంతానికి జిల్లాలో వివిధ విభాగాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అభిప్రాయపడ్డారు. వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలోని ఎం కె నాయుడు కన్వెన్షన్ హాల్ లో నేడు (శుక్రవారం) వరంగల్ లో నిర్వహించనున్న జాబ్ మేళా ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి క్షేత్ర స్తాయి లో పర్యటించి, ఏర్పాట్లను పరిశీలించారు. జాబ్ మేళా ను విజయవంతం చేయడం పై జిల్లాలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అధికారులు వాలంటీర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతిష్టాత్మకంగా టాస్క్ వారి సౌజన్యంతో సుమారు 65 మల్టీ నేషనల్ కంపెనీలను భాగస్వాములను చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు సుమారు10 వేల మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం బల్దియా సమన్వయంతో పనిచేసి జాబ్ మేళాను విజయవంతం చేయాల్సి ఉందని ఇందుకోసం ఫైర్ సేఫ్టీకి, ఫస్ట్ ఎయిడ్, ఫుడ్ స్టాల్ ఏర్పాట్లతో పాటు మాతృమూర్తుల సౌకర్యార్థం ఫీడింగ్ రూము తో పాటు వయోవృద్ధులకు విశ్రాంతి కోసం ఏర్పాట్లు చేయాలని, బ్యాంక్ లింకేజీ, రాజీవ్ యువ వికాసం సంబంధిత కేంద్రం ఐసిడిఎస్ వారికి సంబంధించిన ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. జాబ్ మేళాలో పాల్గొనే అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వీలుగా గ్రౌండ్ ఫ్లోర్ లో 20 హెల్ప్ డెస్కు స్టాళ్లను అలాగే రెండవ అంతస్తులో 30 హెల్ప్ డెస్క్ స్టాళ్లను ఏర్పాటు చేసి వివిధ జాబ్ లకు మెడికల్ ఐటి ఫార్మా అగ్రి ఇంజనీరింగ్ (ట్రేడ్స్) చెందిన అభ్యర్థుల కోసం వాలంటీర్స్ ద్వారా అవగాహన కలిగించి సంబంధిత డిపార్ట్మెంట్ కు చేరుకునేలా గైడ్ చేయాలని అన్నారు. డ్యూటీ నిర్వహించేవారికి, వాలంటీర్లకు, జాబ్ మేళాలకు హాజరయ్యే అభ్యర్థులకు ప్రత్యేక పాస్ లు అందించాలని బందోబస్తు, పార్కింగ్ తో పాటు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా చూడడం, టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) కు చెందిన 15 మంది హెచ్ ఆర్ లు వచ్చే అవకాశం ఉన్నందున వారికి సరైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. బల్దియా కమిషనర్ మాట్లాడుతూ జీడబ్ల్యూఎంసికి చెందిన ఉన్నతాధికారులు మిగతా విభాగాలను సమన్వయం చేసుకొంటూ ఏర్పాట్లలో లోపాలు లేకుండా చూడాలని ఆహారపు ఏర్పాట్లు మంచి నీటి వసతి నీడ ఉండేలా ఏర్పాట్లను పర్యవేక్షి ంచి జాబ్ మేళాను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖమంత్రుల ప్రత్యేక అధికారి శ్రీరాములు శ్రీనివాస్, జిల్లా ప్రోగ్రాం నోడల్ అధికారి రామ్ రెడ్డి సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి రాజేశ్వర్ ఎల్డిఎం రాజు వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

### - ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

తరిగొప్పుల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :



ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అబ్దుల్ నాగారం, అక్కరాజుపల్లి, పోతారం గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహీపాల్ రెడ్డి, ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, ఆర్ఐ రవీందర్, ఏపీఎం విజయ, బారాస మండల అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, బారసా సీనియర్ నాయకులు సంపత్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, లింగం, శ్రీనివాస్,రాజు, రాజేశ్వర్, రామరాజు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలు, రైతుల ఆర్థిక ప్రగతికి సహకార సంఘాలు కృషిచేయాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



నిరుపేదలు, రైతుల ఆర్థిక ప్రగతి పెంచేందుకు సహకార సంఘాలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సహకార సంఘాల కార్యకలాపాల పనితీరును అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. నూతన సహకార సంఘాల ఏర్పాటు ఆవశ్యకతను సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహకార సంఘాల పరిధిలోని వివిధ వృత్తి కుటుంబాలను బలోపేతం చేసేందుకు గ్రామస్థాయిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతుసేవా సహకార సంఘాలు, పాలఉత్పత్తుల సహకార సంఘాలు, మత్స్యసహకార సంఘాలు, కల్లుగీతకార్మిక సంఘాల ద్వారా విస్తృత సేవలు అందించాలన్నారు.



గ్రామీణప్రాంత ప్రజలకు మరింత సేవలందించడానికి మరిన్ని సహకార సంఘాల ఏర్పాటు చేయాలన్నారు. రైతు ఉత్పత్తి కేంద్రాలను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను అధికారులతో సమీక్షిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలనుసరించి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు తమ వ్యాపార పరిధి అవకాశాలను మరింత పెంచుకొని స్వయం సమృద్ధి సాధించాలని తద్వారా రైతులు, గ్రామీణ ప్రజలకు మరింత సేవలందించవచ్చునని అభిప్రాయం వ్యక్తం చేశారు. మత్స్యసహకార సంఘాలు, పాల ఉత్పత్తుల సహకార సంఘాలు తమ వ్యాపార పరిధిని పెంచుకొని సంబంధిత వృత్తి గ్రామీణ ప్రజలకు మరింత సేవలందించవలసిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో జడ్పీ డిప్యూటీ సీఈవో సరిత, జిల్లా సహకార శాఖ అధికారి రాజేందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్, జిల్లా మత్స్యశాఖ అధికారి రాణా ప్రతాప్, పశుసంవర్ధన శాఖ అధికారి రాధా కిషన్, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, విజయడైరీ అధికారి సత్యనారాయణ, డిసిసిబి అధికారి అశోక్, సహకార శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరుకున్న పాఠ్యపుస్తకాలు

**- డీఈవో యం.రమేష్**

*జనగామ టౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :*



రాబోయే విద్యా సంవత్సరం 2025-26కు గాను జనగామ జిల్లాకు రావాల్సిన పాఠ్యపుస్తకాలు గురువారం నుండి చేరుకుంటున్నాయని జనగామ జిల్లా విద్యాశాఖ అధికారి యం.రమేష్ తెలిపారు. జనగామ జిల్లాకు రాబోవు విద్యా సంవత్సరం కోసం 2,78,310పాఠ్యపుస్తకాలు అవసరం ఉంటాయని, రాష్ట్ర గోదాం నుండి గురువారం జిల్లా కేంద్రానికి కొన్ని చేరాయని, ఈ నెల చివరి వరకు అన్ని పాఠ్యపుస్తకాలు చేరుకుంటాయని తెలిపారు. అవి రాగానే జిల్లాలోని అన్ని మండలాల వారీగా పంపిణీ చేస్తామని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠ్యపుస్తకాల మేనేజర్ యం.సంపత్, ఎంఈవో శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంటలు ఎండడం దురదృష్టకరం...

**-దొడ్డురకం వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలి**

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

*నర్మెట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :*



రబీ పంటలు నీరందక ఎండిపోవడం దురదృష్టకరం రైతులు పండించిన దొడ్డు ధాన్యానికి సైతం తెలంగాణ ప్రభుత్వం బోనస్ అందించాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. హనుమంతపురం, బొమ్మకూరు, మల్కాపేట, మచ్చుపాడు, అమ్మపురం, వెల్దండలలో ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాగా, మల్కపేట మచ్చుపాడులో చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ పర్సన్ నల్లనాగుల శ్వేతా వెంకటాచారి తో కలిసి ఎమ్మెల్యే కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు తాము పండించిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు పాటిస్తే మద్దతు ధర లభిస్తుందన్నారు. దళారులను ఆశ్రయించి మోసపోవద్దు అని తెలిపారు. తూకంలో మిల్లర్లు మోసం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దేవాదుల మొదటి పేజ్ రెండో పేజీల్లో పూర్తిస్థాయిలో పనులు పూర్తికాగా మూడో పేజీలో పనులు సైతం ధర్మసాగర్ వరకు పూర్తికా వచ్చాయని తెలిపారు. మరో నెల రోజుల్లో రిజర్వాయర్లలోకి చెరువుకుంటలోకి నిరంధించే ప్రయత్నాలు చేస్తామని అన్నారు. పంటలు ఎండిపోవడంబాధాకరమని ఇకముందు అలాంటి పరిస్థితులు తలెత్తకుండా చూస్తామని తెలిపారు. రిజర్వాయర్లకు నీరు అందకపోతే తన దృష్టికి తేవాలని తెలిపారు.

**- ధాన్యం కొనుగోలు కేంద్రంలో బీఆర్ఎస్-కాంగ్రెస్ వాగ్వాదం:**

ఎమ్మెల్యే రాక కొంత ఆలస్యం కావడంతో హనుమంతపూర్ బొమ్మకురూ చేర్యాల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్వేత డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డితో కలిసి సెంటర్‌ను ప్రారంభించడంతో బిఆర్ఎస్-కాంగ్రెస్ మధ్య ఘర్షణ జరగడంతో సిబ్బందితో కలిసి బందోబస్తు ఏర్పాటు చేసి ఇరుమార్గాలకు నచ్చ చెప్పడంతో కార్యక్రమాలు సజావుగా కొనసాగాయి. కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటరమణజాచార్యులు, ఎంపీడీవో అరవింద్ చౌదరి, ఏవో మనోహిత, విక్రమ్ రావు, ఏపీఎం మాదార రవి సిసిలు యాదగిరి కవితా కుమార్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గద్దల నరసింహారావు, పెద్దిరాజు రెడ్డి, తాజా మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జడ్పిటిసి మాలోతూ శ్రీనివాస్, కోఆప్షన్ ఎండి గౌస్, మండల శాఖ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మార్కెట్ డైరెక్టర్లు లక్ష్మీ, అంజయ్య, దేవులపల్లి భాగ్యలక్ష్మీ, పులి రేణుక, పరిధుల యాదయ్య, బైరగోని అంజయ్య, వంగ భూపాల్ రెడ్డి, ప్రజ్ఞాపూర్ శ్రీధర్, బుర్ర రాజు గౌడ్, నాగపురి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే బడుగుల అభివృద్ధి

*నర్మెట, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పాలనలోనే బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాయని, పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతోనే సాధ్యమైందని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత, డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి అన్నారు. ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి రేవంతరెడ్డి దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. మండలంలో పైలట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపికైన బొమ్మకూరులో గురువారం ఇందిరమ్మ ఇళ్ళకు ముగ్గులు పోసిన అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, జిల్లా మండల నాయకులు యాదయ్య, ఎస్ఆర్ల అంజయ్య, లక్ష్మీదేవులపల్లి భాగ్యలక్ష్మి, పులి రేణుక బాల్ సింగ్ కన్నెబోయిన రామకృష్ణ, ప్రజ్ఞాపురం శ్రీధర్, గొల్లపల్లి బాలచందర్, బుర్ర రాజు, వంగ భూపాల్ రెడ్డి, కాల్వఅశోక్ నరేష్ తదితరులు పాల్గొన్నారు



## జీపీ కార్మికుడు నాగరాజుకు ప్రభుత్వమే మెరుగైన వైద్యం అందించాలి

**- నాగరాజు కుటుంబాన్ని ఆదుకోవాలని ధర్నా**

*రఘునాథపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలంలోని మేకల గట్టు గ్రామపంచాయతీలో వీధి స్తంభాలకు వీధిలైట్లు వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై ప్రమాదకర పరిస్థితులలో వైద్య చికిత్స చేయించుకుంటున్న వేల్పుల నాగరాజుకు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరించి మెరుగైన వైద్యం అందించాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా మండలంలోని పంచాయతీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున బైఠాయించి ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా నాగరాజు కుటుంబానికి న్యాయం చేయాలని, మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ధర్నా వద్దకు వచ్చిన ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించి స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా విరమించేది లేదని తేల్చి చెప్పారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా మల్టీ అధ్యక్షులు రాపర్తి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకోవాల్సిన మల్టీపర్పస్ వర్కర్ విధానం గ్రామపంచాయతీ కార్మికుల ప్రాణాలకు చెలగాటంగా మారిందని, కారోబార్ గా పనిచేస్తున్న వేల్పుల నాగరాజును మల్టీ పర్పస్ వర్కర్ కాబట్టి పంచాయతీ కార్యదర్శి చెప్పిన ఏ పని అయినా చేయాలని ఒత్తిడి చేయడంతో గ్రామంలో స్తంభం వీధిలైట్లు వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డాడని తెలిపారు. దీనికి సంబంధిత అధికారులు, ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ప్రమాదానికి గురైతే కార్మికుడిదే తప్పని వైద్య ఖర్చులు వారి కుటుంబమే పెట్టుకోవాలని ప్రభుత్వం ఇవ్వదని అత్యంత నీచంగా నిర్లక్ష్యంగా సంబంధిత శాఖ అధికారులు మాట్లాడడం మంచి పద్ధతి కాదని సిఐటియు హెచ్చరించారు. పర్మినెంట్ వారికే అన్ని వర్తిస్తాయి వీరు పర్మినెంట్ కాదని చెప్పేసి గ్రామపంచాయతీ కార్మికులను చులకనగా చూడడం తగదన్నారు. వేల్పుల నాగరాజు కార్పోరేట్ ఆసుపత్రిలో తనను బతికించడం కోసం తమ కుటుంబం నిరుపేదలైనప్పటికీ తోచిన మేరకు అప్పులు చేసి వైద్యం చేయిస్తుందని, వారికి పూర్తిస్థాయిలో వైద్యం చేయించే స్తోమత లేకపోవడంతో వారు తీవ్ర మనోవేదనకు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం జిల్లా పంచాయతీరాజ్ అధికారి గారికి దృష్టికి తీసుకెళ్లిన పంచాయతీ కార్మికులు ప్రమాదం గురైతే మాకెందుకులే అనే పద్ధతుల్లో వారి ధోరణి కనబడుతుందన్నారు. ఈ పద్ధతి అధికారులు ఉండకూడదని, ఇప్పటికైనా ప్రభుత్వం మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి పంచాయతీ కార్మికుల ప్రాణాలకు భద్రత కల్పించాలని వారిని ప్రమాద బీమా ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగరాజు కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పొదల నాగరాజు, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఉమ్మగోని రాజేష్, గ్రామపంచాయతీ యూనియన్ మండల నాయకులు రాపోలు రాజ్ కుమార్, సత్య నారాయణ, కొయ్యడ బిక్షపతి, నల్లా రాజన్న, అజ్మత్, షారోన్, ప్రభాకర్ నీలం మధు,యాదలక్ష్మీ, రేణుక అన్ని గ్రామపంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు..

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమపథకాలు ప్రజలకు వివరించాలి

*జనగామ టౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలోని జూబ్లీ ఫంక్షన్ హాల్‌లో బిజెపి పట్టణ కమిటి సమావేశం పట్టణ అధ్యక్షులు బొమ్మకంటి అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల10, 13తేది వరకు పట్టణం లో బిజెపి కార్యకర్తలు, నాయకులు ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ జరిగిన అభివృద్ధిని వారికి వివరిస్తూ పార్టీ లక్ష్యాలను వివరించాలన్నారు. అదేవిధంగా రాబోవు రోజుల్లో తెలంగాణ లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసే విధంగా కార్యకర్తలను జాగృత పరచడం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి పూర్తి కార్యాచరణ ప్రణాళికలను అమలుపరిచే విధంగా పార్టీని పటిష్టం చేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణంలో వివిధ ప్రదేశాలలో స్వచ్ భారత్ కూడా నిర్వహించడం జరుగుతుందని, రాబోయే మున్సిపల్ ఎన్నికలు నాటికి బిజెపి పార్టీ మున్సిపల్ పీఠం ను చేజిక్కించకునేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.